www.aakshitha.com
People's voice
# ఆక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
epaper.aakshitha.com
akshithanews | akshithatelugudaily
సోమవారం 2, జూన్ 2025 | సంపుటి : 15 | సంచిక : 214 | పేజీలు : 8 , + ట్యాబ్ 8 వెల : రూ.5.00
Nalgonda, Ranga Reddy, Hyderabad, Khammam, Warangal, Mahabub Nagar, Karim Nagar, Amaravathi, Uttarandhra
చీఫ్ ఎడిటర్ : యం.దాస్









# అందాల పోటీలు.. రాష్ట్ర పరువు తీసిన రేవంత్ రెడ్డి

## మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు

సిద్దిపేట, : అక్షిత ప్రతినిధి :

.ఏదైనా అంటే తమ వద్ద డబ్బులు లేవని అంటున్న ముఖ్యమంత్రి రేవంత్ అందాల పోటీలు పెట్టి.. వాటి కోసం రూ. 200 కోట్లు ఖర్చు పెట్టారని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు మండిపడ్డారు. .అందాల పోటీలు పెట్టి ఇంగ్లాండ్ అమ్మాయిని రేవంత్ దోస్తులు ఇబ్బంది పెట్టితే ఆమె పారిపోయిందని గుర్తు చేశారు.జగదేవ్‌పూర్ మండలం తీగుల్ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నేడు తెలుగు తల్లి విగ్రహాన్ని ఎమ్మెల్యే హరీష్ రావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ మహిళల పట్ల రేవంత్ రెడ్డి దోస్తులు అనుచితంగా ప్రవర్తించారని నిప్పులు చెరిగారు. విందులు వినోదాల కోసమే ఈ అందాల పోటీలు పెట్టారన్నారు. అందాల పోటీల వల్ల రాష్ట్రానికి చెడ్డ పేరు మాత్రమే వచ్చిందని తెలిపారుబీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పార్టీ అధినేత కేసీఆర్ తెలంగాణను నిలబెడితే ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పండపెడుతున్నాడని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే మార్పు తెస్తామని చెప్పి తెలంగాణ తల్లి నీ మార్చారన్నారు. కేసీఆర్ గుర్తులను మారుస్తామని కాంగ్రెస్ పార్టీ నేతలు చెబుతున్నారన్నారు. కేసీఆర్ చెప్పిన అభివృద్ధిని మారుస్తారా? అంటూ ప్రభుత్వ నేతలను ఆయన సూటిగా ప్రశ్నించారు.రేవంత్ ప్రభుత్వం వచ్చాక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.బిఆర్ఎస్ హయాంలో కరెంట్ పోయేది కాదని కానీ ప్రస్తుతం కరెంట్ కోతలు ఉన్నాయని ఆయన గుర్తు చేశారు. ఆగస్ట్ 15వ తేదీలోగా రైతు రుణ మాఫీ చేస్తానని యాదాద్రి దేవుడిపై సీఎం రేవంత్ రెడ్డి ఒట్టు వేశారని.. అలా ఒట్టు వేసి దేవుడునే మోసం చేశారని మండిపడ్డారు.కేసీఆర్ ఇచ్చిన రెట్టింపు పింఛన్ ఇస్తామని చెప్పి.. అది కూడా ఇవ్వలేదన్నారు. గజ్వేల్ ప్రజలు రేవంత్ రెడ్డి మాటలు నమ్మలేదన్నారు. జన్మలో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయమని ప్రజలు పేర్కొంటున్నారన్నారు.రైతుల కోసం జిలుగు విత్తనాలు రూ. 11 వందలు ఉంటే వాటిని రూ. 22 వందలు చేశారని రేవంత్ సర్కార్‌పై నిప్పులు చెరిగారు. జనానికి జిలుగు విత్తనాలు ఇవ్వలేని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని ఆయన అభివర్ణించారు. కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి కావాలని ప్రజలు కూడా కోరుకుంటున్నారన్నారు. రూ. 1,100 కోట్లు బోనస్ రేవంత్ రెడ్డి బాకీ ఉన్నాడని పేర్కొన్నారు.వడ్ల పైసలు ఇంకా పడట్లేదన్నారు. మొదటి సంవత్సరమే 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి.. తిప్పికొడితే 10 వేల ఉద్యోగాలు కూడా ఇవ్వలేదని చెప్పారు. ఇక గురుకులాల్లో అభివృద్ధి సైతం లేదన్నారు..మూసి నది పునరుద్ధరీకరణ అని చెప్పి.. దానిని అక్కడే వదిలేశారని.. అలాగే హైడ్రా అని దాన్ని కూడా వదిలేశారని వ్యంగ్యంగా పేర్కొన్నారు. ఏది ప్రారంభించినా రేవంత్ సర్కార్ ముందుకెళ్లిందే లేదన్నారు.ఇక కేసీఆర్ హయాంలో రియల్ ఎస్టేట్ బాగా నడిచేదన్నారు. కానీ నేడు భూములు కొనే వారే కరువయ్యారని చెప్పారు. రిజిస్ట్రేషన్ ఆఫీసులలో ఈగలు తోలుతున్నారని ఎద్దేవా చేశారు. కేసీఆర్ హయాంలో ప్రజలు ఇల్లు కట్టున్నారని.. కానీ ప్రస్తుతం అవే ఇండ్లను బ్యాంకులకు తనకా పెడుతున్నారని చెప్పారు.గజ్వేల్ ఏరియాలో ఇండస్ట్రియల్ ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు.వచ్చే 3 సంవత్సరాలలో రాబోయేది బిఆర్ఎస్ పార్టీనే అని మాజీ మంత్రి హరీశ్ రావు జోస్యం చెప్పారు. రాజీవ్ యువశక్తి పేరుతో కాంగ్రెస్ కార్యకర్తలకు మాత్రమే లబ్ధి చేకూరుతుందన్నారు. కానీ కేసీఆర్ హయాంలో ఏ అభివృద్ధి అయినా అందరికీ అందిందన్నారు. వీళ్లేమో ప్రజలకు ఇవ్వరంటా, కాంగ్రెస్ నాయకులకే ఇస్తారంట అంటూ ప్రభుత్వ నేతలపై హరీశ్ రావు మండిపడ్డారు..

### గౌతమ్ ను విడుదల చెయ్యండి

ఇక తెలుగు స్క్రైబ్ గౌతమ్ అరెస్ట్ పై మాజీ మంత్రి హరీష్ రావు స్పందించారు. అర్ధరాత్రి వెళ్ళి, సోషల్ మీడియా యాక్టివిస్ట్ గౌతమ్ ను పోలీసులు అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ప్రభుత్వ అక్రమాలను, ప్రజలకు హామీలు ఇచ్చి మోసం చేసిన వైనాన్ని ప్రశ్నిస్తే టార్గెట్ చేసి కేసులు పెడతారా? అని ఫైర్ అయ్యారు. ఇది పూర్తి అప్రజాస్వామిక చర్య. ప్రజా పాలన అంటే ఇదేనా? అంటూ రేవంత్ రెడ్డిపై ఆగ్రహించారు. అక్రమంగా అరెస్టు చేసిన గౌతమ్ ను తెలంగాణ డీజీపీ వెంటనే విడిచిపెట్టాలని డిమాండ్ చేస్తున్నామన్నారు హరీష్ రావు

# జీహెచ్ఎంసీ టెండర్లను రద్దు చేయాలని కోరుతూ రేవంత్ కు కవిత లేఖ

హైదరాబాద్ : అక్షిత ప్రతినిధి :

మాన్‌సూన్ ఎమర్జెన్సీ టీమ్స్, ఇన్ స్టంట్ రిపేర్ టీమ్స్ టెండర్లను డిమాండ్ చేస్తూ ఆదివారం ఎమ్మెల్సీ కవిత సీఎం రేవంత్ రెడ్డి కి బహిరంగ లేఖ రాశారు.గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో వర్షాకాలంలో చేపట్టాల్సిన ఎమర్జెన్సీ పనుల టెండర్లలో కొందరు అధికారులు తమకు అనుకూలంగా ఉన్న సంస్థలకు లాభం చేకూర్చేందుకు ప్రయత్నిస్తున్నట్టుగా వార్తలు వస్తున్నాయని తెలిపారు. తెలంగాణకు చెందిన బీసీ కాంట్రాక్టర్లకు నష్టం చేసేలా జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ విభాగం అధికారులు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు.ఒక విదేశీ సంస్థకు చెందిన వాహనాలు మాత్రమే ఈ పనుల కోసం వినియోగించేలా నిబంధనలు రూపొందించారని వెల్లడించారు. ఆ సంస్థకు హైదరాబాద్ రెండు షోరూములు మాత్రమే ఉన్నాయి.. ఆ షోరూంలో నిర్వాహకులు తెలంగాణకు చెందిన కాంట్రాక్టర్లతో ఎంఓయూ చేసుకునేందుకు ససేమిరా అంటున్నారు.. తెలంగాణ కాంట్రాక్టర్లు కర్ణాటక షోరూముల డీలర్ల నుంచి ఎంవోయూలు తెచ్చుకున్నా.. వాటి ఫిజికల్ కాపీలు తక్కువ వ్యవధిలో తెచ్చి ఇవ్వాలని అధికారులు ఒత్తిడి తెస్తున్నారని తెలిపారు.ఇప్పటి వరకు జీహెచ్ఎంసీలోని 150 వార్డులకు వేర్వేరుగా టెండర్లు పిలిచేవారని, ఇప్పుడు తొమ్మిది జోన్ల వారీగా మాత్రమే టెండర్లు పిలవడంతో తెలంగాణ కాంట్రాక్టర్లకు నష్టం వాటిల్లుతోందని పేర్కొన్నారు.అధికారులు పేర్కొన్న స్పెసిఫికేషన్స్ కూడిన వాహనాల్లో ఒక క్యూబిక్ మీటర్ మెటీరియల్ కూడా తరలించడం సాధ్యం కాదన్నారు. గతంలో ఇందుకు వినియోగించిన వాహనాల్లో రెండు నుంచి మూడు క్యూబిక్ మీటర్ల మెటీరియల్ తరలించేవారని గుర్తుకు చేశారు.అధికారులు ఒక సంస్థకు, రెండు కాంట్రాక్టు ఏజెన్సీలకు లబ్ధి చేకూర్చేలా నిబంధనలు మార్చడంతో ఒక్కో ఏడాదికి రూ.5.85 కోట్ల అదనపు భారం పడుతుందని తెలిపారు. కాబట్టి ఈ టెండర్లను వెంటనే రద్దు చేసి.. గతంలో మాదిరిగా వార్డుల వారీగా టెండర్లు పిలిస్తే 150 మంది స్థానిక కాంట్రాక్టర్లకు ఉపాధి లభిస్తుందని సూచించారు.

# వేడుకలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి: జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్,అక్షిత బ్యూరో:

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించా లని, ఇందుకోసం పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు.ఖిలా వరంగల్ లోని ఖుష్ మహల్ మైదానంలో ఆదివారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, డిప్యూటీ సిటీ పోలీస్ కమిషనర్ అంకిత్ కుమార్, అదనపు కలెక్టర్ సంధ్యారాణిలతో కలసి పరిశీలించారు. సభా వేదిక వివిధ శాఖల అభివృద్ధి కార్యక్రమాలపై చేసే ఏర్పాట్లను పరిశీలించి సమర్థవంతంగా నిర్వహించుటకు అధికారులకు పలు సూచనలు, సలహాలు చేశారు. అనంతరం అమరవీరుల స్థూపం వద్ద ఏర్పాట్లను పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ పతాకం ఎగురవేయడానికి రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరవుతారని తెలిపారు.ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈఓ రామిరెడ్డి, గృహ నిర్మాణాల శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ గణపతి, ఆర్డీఓ సత్యపాల్ రెడ్డి, తహసిల్దార్ నాగేశ్వరరావు, మున్సిపల్ ఎం హెచ్ ఓ రాజేష్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# అన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో స్లాట్ బుకింగ్‌తో రిజిస్ట్రేషన్‌లు

## సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

హైదరాబాద్: అక్షిత ప్రతినిధి :

రాష్ట్రంలోని అన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో స్లాట్ బుకింగ్ విధానం తోపాటు కృత్రిమ మేధ ( ఎఐ) సేవలను ఉపయోగించుకొని ప్రజలకు మరింత సులువైన సమర్ధవంతమైన సేవలను అందించబోతున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. రాష్ట్ర వ్యాప్తంగా 144 సబ్ రిజిస్ట్రార్ కార్యాల యాలకు గాను ఇప్పటివరకు ప్రయోగాత్మకంగా రెండు విడతల్లో 47 చోట్ల స్లాట్ బుకింగ్ విధానాన్ని అమలుచేయగా తాజాగా జూన్ 2వ తేదీ నుంచి మిగిలిన 97 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అమలు చేస్తున్నట్లు తెలిపారు.స్టాంప్స్‌రిజిస్ట్రేషన్ అధికారులతో నేడు ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆస్తుల క్రయ విక్రయదారులకు సమయం ఆదా అయ్యేలా పారదర్శకంగా అవినీతి రహితంగా మెరుగైన సేవలు అందించేందుకు చేపట్టిన స్లాట్ బుకింగ్ విధానం వల్ల తాము అనుకున్న విధంగానే సత్ఫలితాలు వచ్చాయని, 94 శాతం ప్రజలు సంతృప్తి వ్యక్తం చేశారని అన్నారు.మొదటి దశలో 22 సబ్ రిజిస్టర్ కార్యాలయాలలో ఏప్రిల్ 10 నుంచి ఇప్పటివరకు 30,592 డాక్యుమెంట్లు , రెండో దశలో 25 సబ్ రిజిస్టర్ కార్యాలయంలో మే 12 నుంచి ఇప్పటివరకు 14,099 డాక్యుమెంట్లు మొత్తం 45,191 డాక్యుమెంట్లు రిజిస్ట్రేషన్ జరిగాయని, స్లాట్ బుకింగ్ వల్ల మూడు వేల డాక్యుమెంట్లు ఎక్కువగా రిజిస్ట్రేషన్ జరిగాయని తెలిపారు.ప్రజల ఆలోచనలు, అభిప్రాయాలు, మనోభీష్టం మేరకే ఈ ప్రభుత్వం నిర్ణయాలు తీసుకొని అమలుచేస్తుందన్నారు. అంతిమంగా ప్రజలకు సంతృప్తికర సేవలు అందించడమే ఈ ప్రభుత్వ లక్ష్యమన్నారు. అన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలలో స్లాట్ బుకింగ్ విధానంతో పాటు కృత్రిమ మేధ ( ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్ -ఎఐ) అనుసంధానంతో కూడిన చాట్‌బాట్ %-% మేధ 82476 23578 వాట్సాప్ నెంబర్ ను అందుబాటులోకి తీసుకువచ్చామని మంత్రి వెల్లడించారు. ఈ నూతన ప్రక్రియ వల్ల రిజిస్ట్రేషన్ చేసుకునే వారికి కలిగే సందేహాలు నివృత్తి అవుతాయని అంతేగాకుండా రిజిస్ట్రేషన్ ఆఫీస్ లొకేషన్, స్లాట్ బుకింగ్ ఖాళీల వివరాలు, సమయం అందుబాటు వంటి సమాచారం లభిస్తుందన్నారు.గిఫ్ట్ డీడ్, సేల్ డీడ్ పై రిజిస్ట్రేషన్ ఛార్జీలు మార్కెట్ ధరలు తదితర అన్ని అంశాలపై ఈ ఎఐ చాట్‌బాట్ %-% మేధ ద్వారా సమాచారం తెలుసుకోవచ్చన్నారు. అక్రమాలకు చెక్ పెట్టేలా లే అవుట్‌లలో డబుల్ రిజిస్ట్రేషన్ జరగకుండా, రిజిస్ట్రేషన్ పూర్తయిన వాటి వివరాలు, పూర్తి కాని వాటి వివరాలు ఇటు రిజిస్ట్రేషన్ కార్యాలయంలో అటు బిల్డర్ లేదా డవలపర్ దగ్గర వివరాలు ఉండేలా డవలపర్ రిజిస్ట్రేషన్ మాడ్యూల్ ను త్వరలో తీసుకువస్తామని లిపారు. ఈ మ్యాడుల్ లో రిజిస్ట్రేషన్ అయిన ప్లాట్ల వివరాలు రెడ్ కలర్ లో కనిపిస్తాయి.స్లాట్ బుకింగ్ విధానం దృష్ట్యా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలలో పని భారం అధికంగా ఉన్న పఠాన్‌చెరువు, యాదగిరి గుట్ట, గండిపేట, ఇబ్రహీం పట్నం , సూర్యాపేట, జడ్చర్ల ,మహబూబ్‌నగర్, వనపర్తి, గద్వాల్ మొత్తం తొమ్మిది చోట్ల అదనపు సబ్ రిజిస్ట్రార్‌తోపాటు సిబ్బందిని నియమించడం జరిగిందన్నారు.ఉదయం 10.30 గంటల నుంచి లంచ్ సమయాన్ని మినహాయించి సాయింత్రం 5 గంటల వరకూ స్లాట్ బుక్ చేసుకోవచ్చునని ప్రతి కార్యాలయంలో రోజుకు 48 స్లాట్‌లు బుక్ అవుతాయన్నారు.స్లాట్ బుకింగ్ చేసుకోని వారి కోసం ఏదైనా అత్యవసర సందర్భాలలో సాయంత్రం 5 నుంచి 5.30 గంటల వరకు ఐదు వాకిన్ రిజిస్ట్రేషన్లకు అనుమతి ఇవ్వడం జరిగిందన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా స్లాట్ బుకింగ్ తీసుకువస్తున్న నేపథ్యంలో ఎలాంటి సాంకేతిక సమస్యలు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.స్లాట్ బుకింగ్‌తోపాటు రిజిస్ట్రేషన్ ప్రక్రియను మరింత వేగవంతం చేయడంలో భాగంగా ఆధార్-ఈ సంతకం ప్రవేశపెడుతున్నామని ముందుగా నిజామాబాద్ జిల్లా ఆర్మూర్, ఖమ్మం జిల్లా కూసుమంచి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ప్రయోగాత్మక అమలు చేస్తున్నామని త్వరలో రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తామని వెల్లడించారు.

# మా నిధులు మాకే కావాలంటూ భద్రాచలం ఎమ్మెల్యే ని కలిసిన కొరిపల్లి శ్రీనివాస్



ఖమ్మం/అక్షిత బ్యూరో :

దళిత వాడలను గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేయాలంటూ భద్రాచలం క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావును మర్యాద పూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేసినకోరిపల్లి శ్రీనివాస్.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో దళితవాడల్లో నివసిస్తున్న 400 నుండి 500 వరకు జనాభా కలిగిన దళితవాడలను ప్రత్యేక గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేయాలని ఎస్సీ సబ్ ప్లాన్ నిధుల ప్రతీ బడ్జెట్ లో కాగితం మీద చూపిస్తున్నారు కానీ వినియోగం లో మాత్రం వేరే ఇతర కార్యక్రమము లకు వినియోగించుకుంటున్నాయి. ప్రభుత్వాలు అని ఈ సారి అలా జరగకుండా దళిత వాడల అభివృద్ధి కోసమే వినియోగించ వలసింది గా తెలంగాణ మాదిగ హక్కుల దండోరా ఆధ్వర్యంలో రాష్ట్రంలో ఉన్న ప్రజాప్రతినిధులను అన్ని పార్టీల నాయకులను మేధావులను ప్రజా సంఘాలను కలిసి దళిత సంఘాల ఆధ్వర్యంలో వినతులు ఇస్తున్నాము.దళిత వాడలను గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేయాలని న్యాయమైన డిమాండ్ తో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూనం రాబోవు గ్రామపంచాయతీ ఎన్నికల కల్లా ఇట్టి విషయంపై స్పష్టత ఇవ్వాలని దళితుల న్యాయమైన డిమాండ్ ను తీర్చాలని కోరుకుంటున్నాం అని అయన అన్నారు.ఈ కార్యక్రమంలో షెడ్యూల్ కులాల హక్కుల పోరాట సమితి వ్యవస్థాపకులు బొమ్మెర శ్రీనివాస్ దేవిడ్ రాజ్ కుక్క ముడి సంపత్ దేవరకొండ కిరణ్ ఎనగందుల శ్రీనివాస్ రాందాస్ రమేష్ సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రజలకు ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన మంత్రి కొండా సురేఖ

## సంక్షేమం అభివృద్ధి పథకాల అమలులో దేశం లోనే తెలంగాణ ఆదర్శం

వరంగల్, అక్షిత బ్యూరో:

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రజలకు మంత్రి కొండా సురేఖ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన మహోన్నత ఉద్యమంలో అమరుల త్యాగాలు ఉద్యమకారుల పోరాటాలను ఈ సందర్భంగా మనమందరం స్మరించుకోవాల్సిన అవసరం ఉందని ఒక ప్రకటనలో పేర్కొన్నారు.అనేక మంది యువకుల బలిదానాలు,చూసి తట్టుకోలేక అనేక పోరాటాల అనంతరం నష్టం జరిగినా తెగించి సోనియా గాంధీ తెలంగాణ ప్రజల చిరకాల కోరికను నెరవేర్చారని మంత్రి చెప్పారు. రాష్ట్ర విభజన అనంతరం కొన్ని ఇబ్బందులు ఎదురైనా అంతిమంగా రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజా ప్రభుత్వాన్ని తెచ్చుకున్నారని సామాజికంగా ఆర్థికంగా వెనుకబడిన వర్గాల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడం కోసం గురుకుల పాఠశాలలను,రైతు రుణ మాఫీ,ఉచిత బస్సు,500 గ్యాసు పంపిణీ,ఉచిత విద్యుత్,ఇందిరమ్మ ఇండ్ల, పెద్ద సంఖ్యలో అమలు చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంక్షేమం,అభివృద్ధి కోసం మంత్రి వర్గం అహర్నిశలు కృషి చేస్తున్నాడని పేర్కొన్నారు. దేశం లోనే పేద ప్రజలకు సన్న బియ్యం ఇస్తున్న రాష్ట్రంగా,నిరుద్యోగ యువతకు రాజీవ్,యువ వికాస పథకం, ఇదే కాకుండా పథకాలన్నీ విజయవంతంగా అమలు చేసిన పథకాలు కార్యక్రమాలు దేశంలోని ఇతర రాష్ట్రాలకు కూడా ఆదర్శంగా నిలిచాయన్నారు. రాజకీయాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేయడమే ప్రజా ప్రభుత్వం లక్ష్యమని మంత్రి కొండా సురేఖ అన్నారు.

# చేర్యాల వాసవి పరపతి సంఘం ఎన్నికలు

చేర్యాల, అక్షిత ప్రతినిధి:

చేర్యాల పట్టణ వాసవి గార్డెన్ లో తడక లింగమూర్తి గుప్త , ఉప్పల నర్సింహులు గుప్త మరియు వంగపల్లి శ్రీనివాస్ గుప్త ఆధ్వర్యంలో ఆదివారం వాసవి పరపతి సంఘం ఎన్నికలు నిర్వహించడం జరిగింది. జరిగిన ఎన్నికలలో అధ్యక్షులు గా: మంచాల అంజనేయులు గుప్త, ప్రదాన కార్యదర్శి గా: ఉప్పల నాగరాజు గుప్త, కోశాధికారి : తేరాల శ్రీనివాస్ గుప్త లను ఏకగ్రీవంగా ఎన్నుకోగా, తదుపరి అధ్యక్షులు మంచాల అంజనేయులు గుప్త, మిగతా కార్యవర్గ సభ్యులను, ఉపాధ్యక్షులు గా యాంసాని లక్ష్మణ్ గుప్త మరియు సహయ కార్యదర్శి గా యాంసాని అశోక్ గుప్త ని సభ్యుల సమక్షంలో నియమించడం జరిగింది. ఈ సందర్భంగా కార్యవర్గ సభ్యులందరికీ సంఘము సభ్యులందరి తరపున శుభాభినందనలు తెలిపారు.

# ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి “

## జనయేత్రీ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మునీర్ అహ్మద్ షరీఫ్

మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :







సేవా దృక్పథంతో నిర్వహించే ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జనయేత్రీ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ మునీర్ అహ్మద్ షరీఫ్ కోరారు.. ప్రతినెల మొదటి తారీకున మిర్యాలగూడ పట్టణ మరియు పరిసర ప్రాంతాలలో నిర్వహించే ఉచిత వైద్య శిబిర కార్యక్రమం లో భాగంగా జూన్ నెల మొదటి తారీకు రోజు మిర్యాలగూడ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో గ్రౌండ్ వాకర్స్ అసోసియేషన్ మరియు జనయేత్రి ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిర కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని తమ ఫౌండేషన్ ద్వారా వైద్య శిబిరాలు నిర్వహించడమే కాకుండా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు లక్ష్మణ్, కార్యదర్శి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరాలను పట్టణ మరియు పరిసర ప్రాంత ప్రజలు వినియోగించుకుని వైద్యుల సలహాలతో మంచి మందులు వాడుతూ జీవన ప్రమాణాన్ని పెంచుకోవాలని కోరారు . మిర్యాలగూడ పట్టణంలోని ప్రముఖ వైద్యులు డాక్టర్ జాడీ రాజు, జనరల్ సర్జన్ , డాక్టర్ బాలాజీ, ఎండి జనరల్ ఫిజీషియన్, డాక్టర్ తులసిరామ్, మెడికల్ ఆఫీసర్ ,డాక్టర్ మోయిస్ మెడికల్ ఆఫీసర్, డాక్టర్ విజేందర్, పల్మానాలజిస్ట్, డాక్టర్ రఫీ జనరల్ ఫిజీషియన్, డాక్టర్ నాగు నాయక్ దంత వైద్య నిపుణులు, డాక్టర్ వికాస్ కంటి వైద్య నిపుణులు మాట్లాడుతూ ప్రజలు ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలలో పాల్గొని తమకున్న జబ్బులు తెలుసుకొని వాటికి సంబంధించిన ఉచిత సలహాలు సూచనలు తీసుకొని కొద్దిపాటి మందులతో జీవిత కాలాన్ని మెరుగుపరుచుకోవాలని తెలియజేశారు. ఫౌండేషన్ చేస్తున్న సేవలను గుర్తించి ఎంతోమంది సభ్యులుగా చేరి తమ సంస్థకి చేయూతనిస్తామని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడలోని గవర్నమెంట్ జూనియర్ కళాశాల గ్రౌండ్ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు సుధాకర్, సత్యనారాయణ, నరేందర్ గౌడ్,చిన్న వెంకన్న, వడ్డే రాజు, ఆది రెడ్డి జానకి రామ్ రెడ్డి, రత్నం, ఇద్దయ్య, కోడి థైరో లాబరేటరీస్ టెక్నీషియన్లు లక్ష్మణ్, నీలా శ్రీనివాస్, యాదగిరి , ప్రభాకర్ కార్తీక్ కృష్ణ, సతీష్ లు ఉచితంగా బీ.పి , షుగర్ పరీక్షలను , అతి తక్కువ ఖర్చుతో థైరాయిడ్ టెస్టులు కూడా చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జనయేత్రి ఫౌండేషన్ కుటుంబ సభ్యులు షాహిర్, రాఘవ , శ్రీనివాస్ రెడ్డి, రషీద్, నవీన్ నాగరాజు పాండు నాయక్ రవీందర్ వంశీ జగన్ సాయికుమార్ రమేష్ నగేష్ తదితరులు పాల్గొన్నారు.



AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY




epaper.aakshitha.com
akshithanews akshithatelugudaily
సోమవారం 2, జూన్ 2025 | సంపుటి : 15 సంచిక : 214 | పేజీలు : 8 , + ట్యాబ్ 8 వెల : రూ.5.00 | Nalgonda, Ranga Reddy, Hyderabad, Khammam, Warangal, Mahabub Nagar, Karim Nagar, Amaravathi, Uttarandhra | చీఫ్ ఎడిటర్ : యం.దాస్

## అన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో స్లాట్

# బుకింగ్‌తో రిజిస్ట్రేషన్‌లు

**సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

రాష్ట్రంలోని అన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో స్లాట్ బుకింగ్ విధానం తోపాటు కృత్రిమ మేధ ( ఎఐ) సేవలను ఉపయోగించుకొని ప్రజలకు మరింత సులువైన సమర్ధ వంతమైన సేవలను అందించబోతున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు.



ఫైల్ ఫోటో

# పుష్కర కాల... తెలంగాణ సంబరం




- అమరుల త్యాగం వెలకట్టలేనిది
- తెలంగాణ రైజింగ్ గా ప్రగతి
- పన్నెండేళ్ళ శుభములు
- సీఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

జూన్ 2న తెలంగాణ రాష్ట్ర అవతరణ వేడుకలు జరుపుకుంటున్న సందర్భంగా ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలు కలిసికట్టుగా పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం పదకొండేళ్ళు పూర్తయి పన్నెండో సంవత్సరంలో అడుగుపెడుతోంది. ఈ సందర్భంగా రాష్ట్ర సాధన పోరాటంలో ప్రాణాలు అర్పించిన అమరుల త్యాగాలను ముఖ్యమంత్రి స్మరించుకున్నారు.

ఏళ్లకేళ్లుగా సాగిన తెలంగాణ ఉద్యమంలో పాలుప ంచుకున్న కవులు, కళాకారులు, విద్యార్థులు, ఉపాధ్యాయు లు, ఉద్యోగులు, మేధావులు, జర్నలిస్టులు, న్యాయవాదులు, కార్మికులు, కర్షకులు, మహిళలు, రాజకీయ పార్టీల నాయకులందరికీ ముఖ్యమంత్రి అభినందనలు తెలిపారు. తెలంగాణ ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా తెలంగాణ రైజింగ్ నినాదంతో రాష్ట్ర ఆర్థిక వృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని ముఖ్యమంత్రి ప్రతిన బూనారు. అన్ని రంగాల్లో తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలిచేలా సరికొత్త విధానాలతో.. భవిష్యత్తు ప్రణాళికలు రూపొందిస్తామని అన్నారు.







ఫైల్ ఫోటో

## అందాల పోటీలు.. రాష్ట్ర పరువు తీసిన రేవంత్ రెడ్డి

**మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు**

## విచారణ కోసం వచ్చేస్తున్నా ..

**ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు**

హైదరాబాద్ : అక్షిత ప్రతినిధి :

ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. కేసులో



1గా ఉన్న ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు అమెరికా నుంచి స్వదేశానికి రాబోతున్నట్లుగా ప్రకటించారు.ఇటీవల సుప్రీం కోర్టు ఇచ్చిన ఆదేశాల మేరకు ఆయన ఈ నెల 5న విచారణకు హాజరుకాబోతున్నట్లుగా ఇవాళ ఉదయం కేసు ఇన్వెస్టిగషన్ టీమ్‌కు ముందస్తు సమాచారం అందజేశారు. అదేవిధంగా ఫోన్ ట్యాపింగ్ కేసులో విచారణకు పూర్తిగా సహకరిస్తానని సుప్రీం కోర్టుకు ప్రభాకర్ రావు ఓ అండర్‌టేకింగ్ లెటర్‌ను కూడా మెయిల్ ద్వారా పంపారు.కాగా, ఫోన్ ట్యాపింగ్ కేసులో తనకు ముందస్తు బెయిల్ మంజూరు చేస్తే భారత్‌కు తిరిగి వస్తానంటూ మాజీ ఎస్ఐబీ చీఫ్ ప్రభాకర్ రావు గతంలో తెలంగాణ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. అయితే, కేసులో సుదీర్ఘ వాదనలు విన్న ధర్మాసనం ఆయనకు బెయిల్ ఇచ్చేందుకు నిరాకరిస్తూ మే2న తీర్పును వెలువరించింది. దీంతో హైకోర్టు ఇచ్చిన తీర్పును ప్రభాకర్ రావు సవాలు చేస్తూ మే 9న సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.ఫోన్ ట్యాపింగ్ కేసులో తనపై వచ్చిన ఆరోపణలు పూర్తిగా అవాస్తవాలేనని, చికిత్స నిమిత్తమే తాను అమెరికా వెళ్లినట్లుగా ఆయన తరఫు న్యాయవాది కోర్టుకు వివరించారు. కేసులో ముందస్తు బెయిల్ మంజూరు చేస్తే దేశానికి తిరిగి వస్తానని ఆయన ప్రభాకర్ రావు పిటిషన్‌లో పేర్కొన్నారు. ఇరు పక్షాల వాదనలు విన్న సుప్రీంకోర్టు కీలక ఆదేశాలను జారీ చేసింది.




## జీహెచ్ఎంసీ టెండర్లను రద్దు చేయాలని కోరుతూ రేవంత్‌కు కవిత లేఖ

ఫైల్ ఫోటో

## ఆపరేషన్ సిందూర్‌ను కూడా వదల్లేదు..

**మమతా బెనర్జీపై అమిత్‌షా ఫైర్**

కోల్‌కతా: హైదరాబాద్ : అక్షిత ప్రతినిధి :

ముస్లింల ఓటు బ్యాంకు కోసమే ఆపరేషన్ సిందూర్ వక్ఫ్ సవరణ చట్టాన్ని పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ వ్యతిరేకిస్తున్నారని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా అన్నారు. ఆపరేషన్ సిందూర్‌కు వ్యతిరేకంగా మా ట్లాడటం ద్వారా ఈ దేశంలోని తల్లులు, సోదరీమణులను అగౌరవపరుస్తున్నారని తప్పుపట్టారు. 2026 అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్ర మహిళలంతా ముఖ్యమంత్రికి, టీఎంసీకి గట్టి గుణపాఠం చెప్పాలన్నారు. ఆపరేషన్ సిందూర్‌ను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, బీజేపీ రాజకీయం చేస్తున్నాయని మమతాబెనర్జీ ఇటీవల ఆరోపించారు.

### జాతి భద్రతను నిర్ణయించే ఎన్నికలు

కోల్‌కతాలోని నేతాజీ ఇండోర్ స్టేడియంలో బీజేపీ నేతలు, కార్యకర్తలను ఉద్దేశించి అమిత్‌షా ఆదివారం నాడు మాట్లాడుతూ, రాష్ట్రంలో రాబోయే ఎన్నికలు బెంగాల్ భవిష్యత్తును మాత్రమే కాకుండా జాతి భద్రతను నిర్ణయించే ఎన్నికలని అన్నారు. బంగ్లాదేశీయుల కోసం దేశ సరిహ ద్దులను మమతా బెనర్జీ తెరిచిపెట్టారని ఆరోపించారు. చొరబాటుదా రులను రాష్ట్రంలోకి అనుమతిస్తున్నారని, వారిని అడ్డుకోవడం ఆమె వల్ల కాదని, ఒక్క బీజేపీ ప్రభుత్వం మాత్రమే ఆపని చేయగలదని చెప్పారు. సరిహద్దుల్లో బీఎస్ఎఫ్ ఆపరేషన్, కంచె కోసం భూములు కేటాయించమని అడిగినా ఆమె కేటాయించలేదని మండిపడ్డారు. అందువల్లే చొరబాట్లు కొనసాగుతున్నాయని ఆరోపించారు. 'అధికారం కోసం, ఓటు బ్యాంకు పెంచుకునేందుకు ఇవన్నీ చేస్తున్నారు. మీ తర్వాత మీ మేనల్లుడు సీఎం కావచ్చు. కానీ ఇదెంతమాత్రం కొనసాగనీయరాదు' అని అమిత్‌షా అన్నారు.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

# తెలంగాణ గుండెపై గులాబీ కుంపటి !

## సంపాదకీయం...

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్÷-లో కూడా తెలంగాణ ఎప్పుడూ ఇంతగా దోపిడీకి గురికాలేదు. ఉమ్మడి ఎపిని పాలించిన నేతలు ఎప్పుడూ ఇంతగా అడ్డంగా తెలంగాణను దోచుకోలేదు. అలాగే రాష్ట్రం అప్పులపాలు కాలేదు. ఒక్క కుటుంబం గుప్పిట్లోనే అధికారం ఉండిపోలేదు. ప్రజల ధనమానప్రాణాల పునాదుల మీద ఏర్పడ్డ తెలంగాణ కల్వకుంట్ల కుటుంబం చేతిలో దగాపడ్డది. దోపిడీకి గురయ్యింది. ఇది ముమ్మాటికీ నిజం. కళ్లకు కనిపిస్తున్న నిజం. తెలంగాణ కోసం రోడ్డున పడ్డ ఎందరో మోసపోయారు. ఓ కుటుంబ తెలంగాణను అప్పులపాటు చేసి, తమ బతుకుల బాగుచేసుకుని దర్జాగా వెలుగుతోంది. ఇంతగా డబ్బులు ఎక్కడివి. తెలంగాణను దోచుకున్నారని బిజెపి అంటోంది. కాంగ్రెస్ అంటోంది. కానీ దోపిడీని రుజువు చేసి ఆ కుటుంబ ఆస్తులను జప్తు చేసే కార్యక్రమం మాత్రం జరగడం లేదు. కాళేశ్వరం కెసిర్‌కు ఎటిఎం లాగా మారిందని ప్రధాని మోడీ, హోంమంత్రి అమిత్ షాలు పదేపదే ఆరోపించినా చర్యలు మాత్రం తీసుకోలేదు. అంటే రాజకీయ పార్టీలన్నీ ఒక్కటే. పరస్పరం దూషించు కుంటాయే తప్ప తప్పులు చేసిన వారిని దోషిగా నిలబెట్టలేరు. కెసిఆర్ కుటుంబం ఉద్యమకారులకు ద్రోహం చేసింది. ప్రాణాలు త్యాగం చేసిన కుటుంబాలను మోసం చేసింది. అప్పులు చేసి ప్రజలను కూడా దగా చేసింది. ఇంతగా తెలంగానను దోపిడీ చేసిన పార్టీ టిఆర్ఎస్, బిఆర్ఎస్ తప్ప మరోటి కాదు. ఇప్పుడు ఆ పార్టీలో అధికారం కోసం లేదా పెత్తనం కోసం జరుగుతున్న పోరాటమే కవిత తిరుగుబాటు తప్ప మరోటి కాదు. ఇది ఏమాత్రం ప్రజలకు సంబంధం లేనిది. ఇకపోతే సొంత ఇల్లునే చక్కబెట్టుకోలేని కెసిఆర్ గత పదేళ్లుగా తెలంగాణను ఎలా పాలించారో తెలుసు కోవచ్చు.

ఆయన ఓ అసమర్థ నేత అని అప్పుడూ.. ఇప్పుడూ రుజువు అవుతోంది. సిఎంగా కెసిఆర్ ప్రజలను ఎందుకు కలవాలని, తండ్రిని ఇంట్లోనే మూలన కూర్చుండబెట్టిన కెటిఆర్ పెత్తనం చేసేందుకు చేసిన ప్రయత్నాలే ఇప్పుడు పంచాయితీకి కారణమని భావించాలి. కెసిఆర్ నాయకత్వాన్ని కెటిఆర్ గుప్పిట్లో పెట్టుకున్న కారణంగానే సహించలేక సోదరి కవిత తిరుగబాటు ప్రకటించింది. ఇక్కడ తనకూ కొంత పెత్తనం దక్కక పోవడంతో పాటు, ఉమ్మడి ఆస్తుల విషయంలోనూ పంచాయితీ ఉన్నట్లుగా కనిపిస్తోంది. ఎన్నికల్లో అధికారం కోల్పోయాక అసెంబ్లీకి రాకుండా, పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనకుండా కెసిఆర్ చేసిన తప్పిదం వల్ల కెటిఆర్ చెలరేగి పోతున్నారు. ఇప్పుడు ఆయన కెసిఆర్ నాయకత్వాన్ని సవాల్ చేసే విధంగా తనకు అనుకూలంగా కోటరీని మలచుకున్నారు. పార్టీని తన గుప్పిట్లో పెట్టుకున్నారు. హరీష్ రావును దూరం పెట్టారు. ఇదో రకంగా కెసిఆర్ అసమర్థతకు నిదర్శనంగా చూడాలి. బీఆర్ఎస్‌ను బీజేపీలో విలీనం చేసే కుట్ర జరుగుతోందని కవిత ఇప్పుడు చెప్పడం కాదు..ఎప్పుడో జరిగింది. బిఆర్ఎస్ కోసమే ఎంపి ఎన్నికల్లో సైలెంట్ అయ్యారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయలేదు. కేసుల భయంతోనే ఇదంతా చేస్తున్నారని ప్రజలు ఎప్పుడో గమనించారు. లిక్కర్ కేసులో అడ్డంగా బుక్కయిన కవిత ఇప్పుడు నీతులు మాట్లాడితే ప్రజలు నమ్మరు. ఈ కుటుంబంలో అందరూ అవినీతిపరులే అనడానికి ఎలాంటి సందేహం అక్కర్లేదు. తమ కులం వారికే పదవులు కట్టబెట్టడం, తెలంగాణతో సంబంధం లేని వారికి అధికారాలు కట్టబెట్టడం,కాంట్రాక్టులు కట్టబెట్టడం, తెలంగాణ పోరాటం చేసిన వారిని దూరం పెట్టడం అన్నీ ఓ క్రమపద్ధతిలో తమ దోపిడీకి అనుకూలంగా తీసుకున్న నిర్ణయాలే అని చెప్పకతప్పదు. జయశంకర్ సార్ నుంచి కోదండరామ్ సార్ వరకు అందరూ దగాపడ్డవారే. ఎందుకంటే బిఆర్ఎస్ అన్నది కేవలం ముగ్గురు వ్యక్తుల ఆధిపత్యంలో నడిచింది. కెసిఆర్, కెటిఆర్, కవితలే దానికి బాస్‌లు. మిగీ ఎవరున్నా వారంతా పైకి కనిపించే డమ్మీలే. తనకు, కేసీఆర్ మధ్య దూరం పెంచే కుట్ర జరుగుతోందని కవిత అంటున్నారు. తనను దూరం చేస్తే ఎవరికి లాభమో అందరికీ తెలుసునని, కావాలనే తనను ఎంపీ ఎన్నికల్లో ఓడించారని కూడా కవిత భగ్గుమన్నారు. ప్రజలను వెన్నుపోటు పొడిచిన వారికి కటుఉంబంలో కూడా వెన్నుపోట్లు పొడవడానికి వెరవరని కవిత వ్యాఖ్యలే చెబుతున్నాయి. తెలంగాణను అడ్డంగా నిలువునా దోచుకున్న తరవాత ఇప్పుడు కవిత సామాజిక తెలంగాణ సాధన కోసం తాను పోరాడుతానని అంటే నమ్మడానికి తెలగాణ ప్రజలు సిద్దంగా లేరని గుర్తించడం మంచిది. దోచుకుంది చాలు. ఇక సొంత రాజకీయాలు తేల్చుకుని తెలంగాణను ప్రశాంతంగా బతకనీయాలి. ఎందుకంటే కెసిఆర్ కుటుంబం చేసిన అప్పుల కారణంగా తెలంగాణ వందేళ్లు వెనక్కి పోయింది. బంగారు తెలంగాణ అంటూ కెసిఆర్ తన కుటుంబాన్ని 24 క్యారట్ల గోల్డ్‌గా మార్చుకున్నారు. ఈ క్రమంలో తాజా ఎపిసోడ్ అన్నది కేవలం అధికారం కోసం రాజకుటుంబంలోజరిగే పోరాటం లాంటిదే. సొంత కుటుంబ సభ్యులు ఒకరి గొంతు ఒకరు కోసుకుంటున్నారని చెప్పక తప్పదు. అధికారంలోకి వచ్చేందుకే ఇలాంటి కుతంత్రాలకు వారు తెగగబడతారని కూడా అనుకోవాలి. ఉద్యమకారుల గొంతులను కొడుకు, బిడ్డలు కోశారు. అందులో కవిత పాత్ర కూడా ఉంది. ఎంతో మంది రాజకీయ జీవితాలతో ఆడుకున్న కుటుంబం వాళ్ళది. సొంత కుటుంబాన్ని మేనేజ్ చేసుకోలేని వ్యక్తి కెసిఆర్. అలాంటి కెసిఆర్ తెలంగాణను మళ్ళీ ఎలా పాలిస్తారని ప్రశ్నించుకోవాల్సిన సమయమిది. కేసీఆర్ చేతుల్లో రాష్ట్రం ఉంటే తెలంగాణ నాశనం అవుతుందని రుజువు అయ్యింది. కాళేశ్వరం లాంటి పనికి రాని ప్రాజెక్టులు కట్టి.. అప్పులు తెచ్చి ప్రజలపై భారం మోపారు. అధికారం లేకపోతే ఒక్క నిముషం కూడా ఉండలేని కుటుంబం అని.. తేల్చేసారు. సొంత కుటుంబం సభ్యులు ఒకరి గొంతు ఒకరు కోసుకోవడానికి వెనకాడరని కవిత రుజువు చేశారు. అందుకే కవిత ఎపిసోడ్‌తో ప్రజలకు ఎలాంటి సంబంధం లేదన్నది నూటికినూరుపాళ్లు నిజం. టీఆర్ఎస్ పెట్టడానికి, అధికారంలోకి రావడానికి కృషి చేసిన వేలమంది గొంతులు తడిగుడ్డతో కోసిన చరిత్ర కల్వకుంట్ల కుటుంబానిది. అధికారం కోసం మాత్రమే వీరు రాజకీయం చేస్తున్నారు.కేసీఆర్‌ను మరోసారి అధికారంలో కూర్చోబెట్టడానికి ప్రజలు సిద్ధంగా లేరని తేలింది. కాంగ్రెస్ విఫలం అయితే...ప్రజలు మరో ప్రత్యామ్నాయం చూసుకుంటారే తప్ప కెసిఆర్‌ను, ఆయన కుటుబాన్ని మాత్రం ఇక నమ్మరు.




## ప్రముఖ కవి రచయిత నంది అవార్డు గ్రహీత బుక్కా సత్యనారాయణకు కళా రత్న అవార్డు

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

హైదరాబాద్ త్యాగరాయ గాన సభలో మే 31 న జరిగిన మెగా హెల్పింగ్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో సాహిత్య సాంస్కృతిక సభ వ్యవస్థాపక అధ్యక్షులు మేనేజింగ్ డైరెక్టర్ శిరీష రెడ్డి ఆధ్వర్యంలో కళా రత్న అవార్డ్స్ అందజేయడం జరిగింది. ఈ పురస్కారం ఖమ్మం జిల్లా నుండి ఇద్దరికి మాత్రమే అందుకున్నారు. వారిలో ఒకరు ప్రముఖ కవి రచయిత నంది అవార్డు గ్రహీత సామాజిక సేవకులు డాక్టర్ బుక్కా సత్యనారాయణ కు ఆ వేదికపై కళా రత్న అవార్డు ప్రముఖుల చేతుల మీదుగా పురస్కారం అందుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర అడిషనల్ డీజీపీ హైదరాబాద్ రాందాస్ తేజవత్ నాయక్ మరియు హెల్త్ అడ్వైజర్ శ్రీలత సినీ హీరో పృథ్వీరాజ్ రుద్ర ఈవెంట్స్ హైదరాబాద్ రుద్రా శ్రీను సినీ యాక్టర్ ప్రేమ ప్రసాద్ సినీ యాక్టర్ సునీల్ హైదరాబాద్ వారి చేతుల మీదుగా అయ్యా రంగాల్లో సేవలు అందించిన వారికి పురస్కారం కళా రత్న అవార్డు ప్రధానం చేయాలని ఉద్దేశంతో తెలంగాణ రాష్ట్ర నుండి నంది అవార్డు గ్రహీత డాక్టర్ సత్యనారాయణకు అందించడం జరిగిందని మెగా హెల్పింగ్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మేనేజింగ్ డైరెక్టర్ పి శిరీష రెడ్డి తెలిపారు. ఇలా సేవా దృక్పథం కలవారిని గౌరవించుకోవడం గొప్ప సాంప్రదాయమని పేర్కొన్నారు. బుక్కా సత్యనారాయణ మట్టి మనుషుల మౌనం నివురుగప్పిన నిజం 60 ఏళ్ల సామాజిక సాహితీ ప్రస్థానం వంటి పుస్తకాలు వెలువరించి తన రచనలతో సామాజిక చైతన్యం కలిగించారు. ప్రపంచ తెలుగు మహాసభల్లో పాల్గొని అప్పటి ముఖ్యమంత్రి చేతుల మీదుగా సాహితీ పురస్కారం నగదు పురస్కారం అందుకున్నారని వారు తెలిపారు.రెండు తెలుగు రాష్ట్రాలలో ఉన్నటువంటి సాహితీమూర్తులు దిగ్గజాల దగ్గర ఎన్నో పురస్కారాలు ఎన్నో అవార్డ్స్ తీసుకోవటం గొప్ప విషయం.ముఖ్యంగా సాహితీ దిగ్గజం డాక్టర్ సి నారాయణ రెడ్డి ని వారు ప్రత్యేకంగా కలుసుకోవడం వారిచే ముందుమాట రాయించుకోవడం వారితో ఎంతో స్నేహంగా ఉండటం ఎంతో చెప్పుకోదగ్గ విషయం. ప్రముఖ సాహితీమూర్తులు గజల్ శ్రీనివాస్ మండలి బుద్ధప్రసాద్ దేశపతి శ్రీనివాస్ సుద్దాల అశోక్ తేజ జయరాజు వంటి ప్రముఖుల సాహితీ వారసత్వంలో రెండు తెలుగు రాష్ట్రాల్లో సాహితీ సభల్లో పాల్గొని కీర్తి పురస్కారాన్ని అందుకున్నారని వారు గుర్తు



చేశారు.వీరు కవి రచయితగా సామాజ సేవకులుగానే కాక వికాస వేదిక సాహితీ సంస్థ రాష్ట్ర గౌరవ అధ్యక్షులుగా తెలంగాణ రచయితల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా రెడ్ క్రాస్ సొసైటీ కార్యవర్గ సభ్యులుగా మున్సిపల్ ఉద్యోగుల సంఘం గౌరవ అధ్యక్షులుగా ప్రిన్సెస్ అసోసియేషన్ గౌరవ సభ్యులుగా సీనియర్ సిటిజన్ సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులుగా సేవలు అందిస్తున్నారని ముఖ్యులు అన్నారు.ముఖ్యంగా కరోనా సమయంలో చనిపోయిన వారిని కన్నడం చేయుట చికిత్స పొందుతున్న వారికి అండగా ఉండి వైద్యశాల ఇప్పించడం కరోనా పరిస్థితిలపై ఎప్పటికప్పుడు అవగాహన కల్పించడం వంటి కార్యక్రమాల్లో విరివిగా పాల్గొని మరియు అనాథలకు అన్నదానం వివిధ సేవా రంగాలలో సేవలందించడం మానవత్వం గల వ్యక్తిగా సమాజానికి తన సేవలు అందించి ఇప్పుడు నంది అవార్డు డాక్టరేట్ కలవరత్న అవార్డు ఇలా ఎన్నో పెద్దల సమక్షంలో సాహితీ పురస్కారాలు అందుకోవటం నిజంగా గర్వించదగ్గ విషయం లెజెండ్ శ్రీనివాస్ కొంపెల్లి రామయ్య ఆంబోతు జయ వాసు గాజుల భారతి ఎడవల్లి శైలజ శ్రీనివాస్ కొత్త శంకర్ రెడ్డి మరి వికాస వేదిక భద్రాద్రి కొత్తగూడెం మహబూబాద్ సూర్యపేట అధ్యక్ష కార్యదర్శులు వారి కార్యవర్గం మరియు గుర్రం జాషువా సాహిత్య వేదిక అధ్యక్షులు కార్యదర్శి మువ్వా శ్రీనివాసరావు పగిడిపల్లి వెంకటేశ్వర్లు అక్షరాలతో నిర్వాహకులు నామా పురుషోత్తం రాస మల్ల ఉపేందర్ దాసరి శ్రీనివాస్ కన్నెగంటి వెంకటయ్య రౌతు రవి పలు పలువురు కవులు రచయితలు సామాజికవేత్తలు సత్యనారాయణకు కళా రత్నం అవార్డు రావడం ఎంతో ఆనందదాయకమని వారు ఇంకెన్నో పురస్కారాలు అందుకోవాలని అన్నారు.

## తెలంగాణ ప్రజలకు రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు-మాజీ ఎంపీ నామ

### -అమరులు ఉద్యమకారుల పోరాటాలు త్యాగాలను స్మరించుకుందాం

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రజలకు బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత ఖమ్మం మాజీ



ఎంపీ నామ నాగేశ్వరరావు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన మహోన్నత ఉద్యమంలో అమరుల త్యాగాలు ఉద్యమకారుల పోరాటాలను ఈ సందర్భంగా మనమందరం స్మరించుకోవాల్సిన అవసరం ఉందని ఒక ప్రకటనలో ఆయన పేర్కొన్నారు.కేసీఆర్ గాంధీజీ చూపిన అహింసా మార్గంలో శాంతియుత ఉద్యమాన్ని నడిపించి ప్రజల చిరకాల కోరికను నెరవేర్చారని నామ చెప్పారు. తాను 15వ లోక్‌సభలో పార్లమెంటరీ పార్టీ నేతగా ఉన్న సమయంలోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునర్విభజన బిల్లు ప్రవేశపెట్టడం జరిగిందని దానికి అనుకూలంగా తానే మొట్ట మొదటి ఓటు వేశానని నామ వివరించారు. రాష్ట్ర ఏర్పాటు అనంతరం తొలి ముఖ్యమంత్రి కేసిఆర్ అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి విజయవంతంగా అమలు చేశారని రైతుబంధు రైతు బీమా మిషన్ భగీరథ మిషన్ కాకతీయ కళ్యాణలక్ష్మీ, ఆసరా పెన్షన్లు పెంపు కేసీఆర్ కిట్ కంటి వెలుగు డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల నిర్మాణం వంటి పథకాల ద్వారా పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఎంతగానో మేలు జరిగిందని తెలిపారు. సామాజికంగా ఆర్థికంగా వెనుకబడిన వర్గాల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడం కోసం గురుకుల పాఠశాలలను పెద్ద సంఖ్యలో నెలకొల్పారని నామ పేర్కొన్నారు. కేసీఆర్ విజయవంతంగా అమలు చేసిన పథకాలు కార్యక్రమాలు దేశంలోని ఇతర రాష్ట్రాలకు కూడా ఆదర్శంగా నిలిచాయన్నారు. తెలంగాణ సమాజంలో ప్రతి వర్గానికి ప్రాతినిథ్యం కల్పిస్తూ అభివృద్ధికి దోహదపడే విధంగా కేసీఆర్ పాలన సాగిందని తన ప్రకటనలో నామ పేర్కొన్నారు. రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్, ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా గిట్టుబాటు ధరలు, బస్తీ దవాఖానాలు, ఆర్‌టీసీ ద్వారా మెరుగైన రవాణా సేవలు అందిస్తూ తెలంగాణ రాష్ట్రం కొత్త ప్రస్థానానికి బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే నాంది పలికిందన్నారు.తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని కేవలం ఉత్సవంగా కాక అమరుల త్యాగాల గొప్పతనాన్ని స్మరించుకునే పర్వదినంగా ఉద్యమ సంకల్పాన్ని నిలబెట్టే స్ఫూర్తిదాయక రోజుగా జరుపుకోవాలని మాజీ ఎంపీ నామ బీఆర్ఎస్ శ్రేణులు అన్ని వర్గాల ప్రజలకు పిలుపునిచ్చారు. యువత ఈ ఉద్యమ చరిత్రను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు రాష్ట్రం ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడానికి పాలకులు బాధ్యతగా పని చేయాలని సూచించారు.

## కాల్ సెంటర్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**వరంగల్, అక్షిత బ్యూరో:**

జిల్లాలో ధాన్యం కోనుగొలులో ఉత్పన్నమయ్యే సమస్యల సత్వర పరిష్కారానికి ఏర్పాటుచేసిన కాల్ సెంటర్ ను



సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు.ఆదివారం జిల్లా కలెక్టరేట్ లో నిర్వహిస్తున్న కాల్ సెంటర్ ను కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి టోల్ ఫ్రీ నెంబర్ కు రైతుల నుండి వచ్చిన ఫిర్యాదుల నమోదు రిజిస్టర్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏ ఏ సమస్యలపై రైతులు ఫిర్యాదులు చేశారు, పరిష్కార వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. రైతులు ధాన్యానికి కొనుగోలుకు సంబంధించి కాల్ సెంటర్ కుమే 21వ తేదీ నుండి నేటి వరకు మొత్తం 20 ఫిర్యాదులు రాగా పరిష్కార నిమిత్తం సంబంధిత అధికారులకు పంపించడం జరిగిందని సిబ్బంది కలెక్టర్ కు తెలిపారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతుల సౌకర్యం కోసం ఏర్పాటుచేసిన ఈ కాల్ సెంటర్ టోల్ ఫ్రీ .18004253424 నెంబర్ ను సద్వినియోగం చేసుకోని ధాన్యం కొనుగొలు ప్రక్రియ, ధాన్యం సేకరణ, రవాణా, మద్దతు ధర,తదితర సమస్యలను పరిష్కరించుకోవాలని కలెక్టర్ కోరారు.

## ఘనంగా అరవింద విద్యాలయం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలంలో అరవింద విద్యాలయంలో 2000-2001 లో పదో తరగతి చదువుకున్న విద్యార్థులు నిన్న ఖమ్మం గ్రాండ్ గాయత్రి హొటల్లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా



నిర్వహించారు. ఈ సందర్భంగా అలనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఆనందోత్సాహాలతో గడిపారు. నాటి విద్యార్థులు వివిధ రంగాల్లో సెటిలై 25 ఏళ్ల తర్వాత మళ్ళీ కలుసుకోవడంతో వాళ్ళ ఆనందాలకు అవధులు లేకుండా పోయింది. నాడు వారికి బోధించిన ఉపాధ్యాయులు నూతక్కి విష్ణుమూర్తి కృష్ణారావు పాషా గోపాల చారి నరసయ్య కృష్ణారెడ్డి ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. అనంతరం పసందైన వంటకాలతో విందు ఆరగించి ఆటపాటలతో డాన్సులతో గడిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఆజాద్ గంగాధర్ షేక్ నాగుల్ మీరా వీరభద్రం నాగలక్ష్మి శైలజ రేణుక వీరబాబు సైదారావు తదితరులు పాల్గొన్నారు.



www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY
జాతీయ దినపత్రిక

# ఆట



## క్రికెటర్ రింకు సింగ్-ఎంపీ ప్రియా సరోజ్ పెళ్లి ముహూర్తం ఫిక్స్..!

**అక్షిత ప్రతినిధి :**

జౌన్‌పూర్‌లోని మచ్లిషహర్ ఎంపీ ప్రియా సరోజ్ సింగ్, ప్రముఖ క్రికెటర్ రింకు సింగ్ పెళ్లి ముహూర్తం ఫిక్స్ అయ్యింది. వీరిద్దరి నిశ్చితార్థం ఈ నెల 8న లక్నోలో జరుగనున్నది. ఇక వివాహం నవంబర్ 18న వారణాసిలోని హెూటల్ తాజ్‌లో జరుగనున్నది. ఈ వివాహ వేడుకకు క్రికెటర్లతో పాటు సినీ ప్రముఖులు, పారిశ్రామికవేత్తలు, రాజకీయ నేతలు హాజరు కానున్నారు. ఐపీఎల్‌లో కోల్‌కతా నైట్‌రైడర్స్ తరపున ఆడుతున్న అలీగఢ్‌కు చెందిన రింగు సింగ్ ప్రియాను వివాహం చేసుకోనున్నారు. తొలిసారి ఎంపీగా ఎన్నికైన ప్రియా సరోజ్ తండ్రి కెరాకట్ అసెంబ్లీ స్థానం నుంచి ఎస్పీ ఎమ్మెల్యే అయిన తుఫానీ సరోజ్ ఈ విషయాన్ని ధ్రువీకరించారు. అలీగఢ్‌లో రింకు కుటుంబాన్ని కలిశానని ఎమ్మెల్యే చెప్పారు. కుటుంబ సభ్యులు వివాహానికి సిద్ధంగా ఉన్నారని.. ఐపీఎల్ తర్వాత వివాహం జరుగుతుందన్నారు. ప్రస్తుతం ఎంగేజ్‌మెంట్ వేడుక తేదీని నిర్ణయించినట్లు తెలిపారు.



సంప్రదాయబద్ధంగా వివాహం జరుగుతుందని.. దేశవ్యాప్తంగా ప్రముఖ రాజకీయ నాయకులు, క్రికెటర్లు, సినీ తారలు హాజరవుతారన్నారు. ప్రియా సరోజ్ వృత్తిరీత్యా న్యాయవాది కాగా.. ప్రియా, రింకు ఇద్దరికి పరిచయం ఉంది. పరిచయం స్నేహంగా.. ఆ తర్వాత ప్రేమగా మారింది. వీరిద్దరి పెళ్లికి ఇరు కుటుంబాలు సైతం అంగీకరించాయి.

# ఇక బౌలర్లకు పండగే..

## త్వరలోనే కొత్త రూల్‌ని తీసుకురానున్న ఐసీసీ..!

**అక్షిత ప్రతినిధి :**

ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ త్వరలోనే కొత్త రూల్స్‌ను తీసుకురాబోతున్నది. ఇది బౌలర్లకు పండగలాంటి వార్తే. వన్డే క్రికెట్‌లో గత కొద్ది సంవత్సరాలుగా రెండు బాల్స్ నిబంధన అమలు చేస్తున్న విషయం తెలిసిందే. అయితే, ఈ రూల్ బౌలర్లకు పెద్దగా అనుకూలంగా లేదని.. బ్యాటర్లకు ఉపకరిస్తుందనే విమర్శలున్నాయి. ఈ క్రమంలో కొత్త నిబంధనతో బౌలర్లకు ప్రయోజనం చేకూరనున్నట్లు తెలుస్తున్నది. ప్రస్తుత అమలులో ఉన్న నిబంధనల ప్రకారం ఒక వన్డే ఇన్నింగ్‌లో రెండు వేర్వేరు బాల్స్‌ను ఒక్కో ఎండ్ నుంచి 25 ఓవర్ల చొప్పున బౌలింగ్ వేస్తున్న విషయం తెలిసిందే. అయితే, క్రిక్ బజ్ నివేదిక ప్రకారం.. జులై నుంచి కొత్తగా ఈ కొత్త నిబంధన అమలులోకి రానున్నది. ఈ రూల్స్ ప్రకారం.. మ్యాచ్ ప్రారంభం నుంచి 34 ఓవర్‌కు రెండు బాల్స్‌ను ఉపయోగిస్తారు. అప్పటి నుంచి ఒక్కో ఎండ్ నుంచి రెండో బాల్స్‌ని ఉపయోగిస్తారు.

### క్వాలిఫయర్-1 గెలిచిన జట్టుకే ఐపీఎల్ టైటిల్ అవకాశాలు..! ఈ సారి ఆర్‌సీబీకి అనుకూలించేనా..?

అయితే, 35వ ఓవర్ తర్వాత ఫీల్డింగ్ సైడ్ రెండు బాల్స్‌లో ఒకదాన్ని మాత్రమే ఎంచుకొని.. మిగతా ఓవర్ల వరకు అదే బాల్‌ను వినియోగించాల్సి ఉంటుంది. గతంలో రెండు బాల్స్ వాడటం వల్ల ఒక బంతి చాలా ఎక్కువగా పాతపడకపోవడం వల్ల రివర్స్ స్వింగ్ చాలా అరుదుగా లభిస్తుండేది. కానీ, 35వ ఓవర్‌లో ఒకే బాల్‌ను కొనసాగించడం వల్ల బంతి పాతపడే అవకాశం ఎక్కువగా ఉంటుంది. దాంతో చివరి 10 ఓవర్లలో రివర్స్ సింగ్ లభించే అవకాశాలు మరింత పెరుగుతాయి. దాంతో బౌలర్లకు మరింత ప్రయోజనకరంగా ఉండనున్నది. వన్డేల్లో బ్యాట్స్‌మెన్ హవా ఎక్కువగా ఉందని.. బౌలర్లకు ఎలాంటి ప్రయోజనం లేదనే విమర్శలు వచ్చాయి. బాల్‌కు, బ్యాట్‌కు మధ్య పోటీ సమతూకంగా ఉండాలని చూడాలని పలువురు మాజీలు డిమాండ్ చేశారు. తాజాగా ఐసీసీ నవ్డే ఫార్మాట్‌లో సమతూకం తీసుకువచ్చినట్లవుతుందని విశ్లేషకులు పేర్కొంటున్నారు.







# వినియోగదారులకు అలర్ట్..

## అమల్లోకి కొత్త రూల్స్

**భారతదేశంలో నుంచి కొత్త నిబంధనలు అమల్లోకి రాబోతున్నాయి. ఈ మార్పులు ప్రధానంగా ఆర్థిక రంగానికి సంబంధించినవి కావడంతో, సామాన్య ప్రజల దైనందిన జీవితంపై గణనీయమైన ప్రభావం చూపనున్నాయి. అయితే ఈ కొత్త రూల్స్ వాటి ప్రభావాలు ఎలా ఉంటాయో ఇక్కడ చూద్దాం.**

### క్రెడిట్ కార్డ్ వినియోగదారులకు కొత్త రూల్స్

**అక్షిత ప్రతినిధి :**

క్రెడిట్ కార్డ్ వినియోగదారులకు కొన్ని కీలక మార్పులు రానున్నాయి. యుటిలిటీ బిల్లుల (విద్యుత్, నీరు వంటివి) చెల్లింపులకు అదనపు ఛార్జీలు విధించే అవకాశం ఉంది. అలాగే, కొన్ని బ్యాంకులు ఇంధన చెల్లింపులపై (ఉదాహరణకు, కోటక్ మహీంద్రా బ్యాంక్) నెలవారీ పరిమితిని మించి చెల్లిస్తే 1% ఛార్జీని వసూలు చేయవచ్చు. అద్దె, యుటిలిటీ బిల్లులు, బీమా వంటి వాటిపై లభించే రివార్డ్ పాయింట్లపై కూడా పరిమితులు విధించే అవకాశం ఉంది. ఆటో-డెబిట్ చెల్లింపులు విఫలమైతే విధించే జరిమానా 2%కి తగ్గించబడవచ్చు. అంతర్జాతీయ లావాదేవీల రుసుములు, రివార్డ్ పాయింట్లపై కూడా మార్పులు ఉండవచ్చు కాబట్టి, మీ బ్యాంకుతో నిర్ధారించుకోవడం మంచిది.నుండి ఉచిత పరిమితికి మించి డబ్బు విత్‌డ్రా చేయడానికి ఛార్జీలు పెరిగే అవకాశం ఉంది. ప్రతి బ్యాంకు తన సొంత నిబంధనలను కలిగి ఉంటుంది, కాబట్టి మీ బ్యాంకు వెబ్‌సైట్ లేదా యాప్‌ను తనిఖీ చేయడం అవసరం. ఇదిలా ఉండగా, ప్రతి నెల 1వ తేదీన దేశీయ %బ్రా+% సిలిండర్ ధరలు సవరించబడతాయి. చమురు కంపెనీలు మరియు మార్కెట్ పరిస్థితుల ఆధారంగా ధరలు పెరగవచ్చు, తగ్గవచ్చు లేదా మారకుండా ఉండవచ్చు.

### ఆర్థిక పథకాలపై ప్రభావం

కొన్ని బ్యాంకులు ఫిక్స్‌డ్ డిపాజిట్ వడ్డీ రేట్లను తగ్గించవచ్చు. ఉదాహరణకు, సూర్యోదయ్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ 60 బేసిస్ పాయింట్ల వరకు రేట్లను తగ్గించవచ్చు. ఇది పొదుపు చేసే వారిపై ప్రభావం చూపనుంది.


### ఆధార్ అప్‌డేట్

ఆధార్ వివరాలను ఆన్‌లైన్‌లో ఉచితంగా అప్‌డేట్ చేయడానికి జూన్ 14, 2025 చివరి తేదీ. ఈ తేదీ తర్వాత, ఆన్‌లైన్ అప్‌డేట్‌లకు ?25, ఆధార్ కేంద్రాలలో అప్‌డేట్‌లకు ?50 ఛార్జీ విధించబడుతుంది.ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ (%జూఖీూ%) జూన్ 1, 2025 నుండి %జూఖీూ% 3.0 ని ప్రవేశపెట్టింది. ఈ నూతన విధానం కింద, %ఖూ×% (యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్) ద్వారా %ూఖీ% (ప్రావిడెంట్ ఫండ్) విత్‌డ్రా చేసుకునే సౌకర్యాన్ని కల్పించింది. ఈ మార్పుతో, %జూఖీూ% సభ్యులు తమ %ూఖీ% మొత్తాన్ని గతంలో మాదిరిగానే కాకుండా, %ఖూ×% ద్వారా, అలాగే %ూుఠీ%ల ద్వారా కూడా విత్‌డ్రా చేసుకోవచ్చు. ఈ సౌకర్యం ప్రస్తుతం జనరల్ ప్రావిడెంట్ ఫండ్ (%+ూఖీ%) మరియు పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ (%ూూఖీ%) సభ్యులకు పైలట్ ప్రాజెక్ట్‌గా అందుబాటులోకి వచ్చింది. ఈ కొత్త విధానం %ూఖీ% విత్‌డ్రాయల్ ప్రక్రియను మరింత తేలికగా, వేగవంతంగా చేస్తుంది. ముఖ్యంగా, పీఎఫ్‌ను పెన్షనర్లకు మరింత అందుబాటులో ఉంచాలనే లక్ష్యంతో ఈ మార్పులు తీసుకురాబడ్డాయి. %జూఖీూ% 3.0 ప్లాట్‌ఫామ్ ద్వారా, %ూఖీ% విత్‌డ్రాయల్ ప్రక్రియ సరళీకృతం కావడంతో పాటు, %ఖ్జ% ప్రక్రియలు వేగవంతం అవుతాయి, క్లెయిమ్ ప్రాసెసింగ్ కూడా వేగంగా పూర్తవుతుంది. భవిష్యత్తులో %ూుఠీ%-వంటి కార్డులను కూడా ప్రవేశపెట్టే ఆలోచన ఉంది. యాప్‌ల ద్వారా జరిగే లావాదేవీలలో కీలక మార్పు రాబోతోంది. నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (%చీూజ×%) ఆదేశాల మేరకు, ఇకపై అన్ని %ఖూ×% యాప్‌లు డబ్బు అందుకునే వారి అసలు బ్యాంకు పేరును మాత్రమే చూపించాలి. దీని అర్థం ఏమిటంటే.. ఇప్పటివరకు లావాదేవీలు చేసేటప్పుడు %ు=% కోడ్‌ల ద్వారా వచ్చే పేర్లు లేదా యూజర్లు తమకు నచ్చినట్లు పెట్టుకున్న పేర్లు (ఉదాహరణకు రాజు కిరాణ షాపు) ఇకపై కనిపించవు. దీనికి బదులుగా, గ్రహీత ఏ బ్యాంకులో ఖాతా కలిగి ఉన్నారో, ఆ బ్యాంకు అసలు పేరు మాత్రమే కనిపిస్తుంది. ఉదాహరణకు, మీరు ఒక దుకాణానికి డబ్బు పంపుతున్నట్లయితే, ఆ దుకాణం పేరు కాకుండా, వారు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో ఖాతా కలిగి ఉంటే, 'స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా' అని కనిపించబోతుంది. ఈ కొత్త నిభందనల వలన డబ్బు ఎవరికి, ఏ బ్యాంకుకు వెళ్తుందో మరింత స్పష్టంగా తెలుసుకోవచ్చు. ఇది లావాదేవీలలో పొరపాట్లు జరగకుండా, మోసాలను తగ్గించడంలో సహాయపడుతుంది.మ్యూచువల్ ఫండ్స్‌పై కొత్త రూల్స్: కట్-ఆఫ్ సమయాల్లో మార్పు

మ్యూచువల్ ఫండ్లలో పెట్టుబడి పెట్టేవారికి సెబీ (సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా) కొత్త నిబంధనలను తీసుకొచ్చింది. జూన్ 1, 2025 నుండి ఈ కట్-ఆఫ్ సమయాలు అమలులోకి వచ్చాయి. కొత్త నిబంధనల ప్రకారం, ఆఫ్‌లైన్ ద్వారా మ్యూచువల్ ఫండ్ లావాదేవీలు (అంటే బ్రోకర్ ఆఫీసులలో లేదా నేరుగా ఫండ్ హౌస్‌లలో) మధ్యాహ్నం 3 గంటల వరకు మాత్రమే స్వీకరించబడతాయి. అంటే, మీరు ఏదైనా కొనుగోలు లేదా అమ్మకం ఆర్డర్‌ను మధ్యాహ్నం 3 గంటలలోపు సమర్పిస్తే, అదే రోజు మార్కెట్ ధరలకు అది వర్తిస్తుంది. అలాగే, ఆన్‌లైన్ ద్వారా మ్యూచువల్ ఫండ్ లావాదేవీలకు (అంటే మొబైల్ యాప్‌లు లేదా వెబ్‌సైట్‌ల ద్వారా) సాయంత్రం 7 గంటలను కట్-ఆఫ్ సమయంగా నిర్ణయించారు. మీరు ఆన్‌లైన్‌లో సాయంత్రం 7 గంటలలోపు ఆర్డర్ చేస్తే, అదే రోజుకి సంబంధించిన యూనిట్ ధర (%చీూం%) వర్తిస్తుంది.డ్రైవింగ్ లైసెన్స్ నిబంధనలు: జూన్ 1, 2025 నుంచి కొనసాగింపుడ్రైవింగ్ లైసెన్స్‌లకు సంబంధించి గతేడాది జూన్ 1, 2024 నుంచి అమలులోకి వచ్చిన కొత్త నిబంధనలు 2025 జూన్‌లోనూ కొనసాగుబోతున్నాయి. ఈ మార్పులు డ్రైవింగ్ లైసెన్స్ పొందే ప్రక్రియను సులభతరం చేయడంతో పాటు, నిబంధనల ఉల్లంఘనకు కఠినమైన జరిమానాలను కూడా నిర్దేశిస్తాయి.

### డ్రైవింగ్ టెస్ట్‌లలో మార్పులు:

ఇకపై, గుర్తింపు పొందిన ప్రైవేట్ డ్రైవింగ్ స్కూళ్లలో డ్రైవింగ్ టెస్ట్‌లను నిర్వహించనున్నారు. ఈ డ్రైవింగ్ స్కూళ్లు టెస్ట్‌లు నిర్వహించి, విజయవంతంగా పూర్తి చేసిన వారికి సర్టిఫికెట్‌ను జారీ చేస్తాయి. ఈ సర్టిఫికెట్ ఉన్న వారికి రీజినల్ ట్రాన్స్‌పోర్ట్ ఆఫీస్ (%=ూ%) వద్ద మళ్లీ టెస్టింగ్ అవసరం లేకుండానే డ్రైవింగ్ లైసెన్స్ జారీ చేయబడుతుంది. ఇది లైసెన్స్ పొందే ప్రక్రియను వేగవంతం చేస్తుంది. లైసెన్స్ లేకుండా డ్రైవింగ్ చేస్తే రూ. 2,000 జరిమానా విధించబడుతుంది. అంతేకాకుండా, మైనర్లు (18 సంవత్సరాలలోపు వారు) డ్రైవింగ్ చేస్తే రూ. 25,000 భారీ జరిమానా విధిస్తారు. ఈ నిబంధనలు జూన్ నెలలో కూడా అమల్లో కాబోతున్నాయి.




www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY
జాతీయ దినపత్రిక

# బిజినెస్..

## కార్ల సందడే.. సందడి

### జూన్‌లో విడుదలకానున్న నాలుగు నూతన మాడళ్లు

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

దేశీయ రోడ్లపై మరిన్ని నూతన కార్లు దూసుకుపోవడానికి సిద్ధమయ్యాయి. ఇప్పటికే కొనుగోలుదారులను ఆకట్టుకోవడానికి పలు మాడళ్లను విడుదల చేసిన దేశీయ, అంతర్జాతీయ ఆటోమొబైల్ సంస్థలు మరిన్ని మాడళ్లను విడుదల చేయడానికి రెడీ అవుతున్నాయి. జూన్ నెలలో నాలుగు నూతన కార్లు అందుబాటులోకి రాబోతున్నాయి. వీటిలో ఈవీతోపాటు ఎస్‌యూవీ, లగ్జరీ కార్లు ఉన్నాయి. దేశీయంగా ఈవీలకు పెరుగుతున్న డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకొని టాటా మోటర్స్ సరికొత్త మాడల్‌ను పరిచయం చేస్తున్నది.

**టాటా హారియర్ ఈవీ**

ఈ ఏడాది జరిగిన భారత్ మొబిలిటీ గ్లోబల్ ఎక్స్‌పోలో ప్రదర్శించిన హారియర్ ఈవీ మాడల్‌ను అందుబాటులోకి తీసుకురావడానికి సిద్ధమైంది టాటా మోటర్స్. జూన్ 3న విడుదలకానున్న ఈ మాడల్ ధర రూ.25 లక్షల స్థాయిలో ఉంటుందని అంచనా. సింగిల్ చార్జింగ్‌తో 500 కిలోమీటర్ల వరకు ప్రయాణించే ఈ మాడల్‌లో 10.25 ఇంచుల డిస్‌ప్లే, పనోరమిక్ సన్‌రూఫ్, జేబీఎల్ సౌండ్ సిస్టమ్‌తో 10 స్పీకర్లు, ఏడు ఎయిర్‌బ్యాగ్‌లు, 360 డిగ్రీల కెమెరా, ముందు-వెనుక రియర్ పార్కింగ్ సెన్సార్, అడ్వాన్స్‌డ్ డ్రైవర్ అసిస్టెన్స్ సిస్టమ్ వంటి ఫీచర్స్‌తో తయారుచేసింది.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
www.aakshitha.com
సినిమా
CINEMA




# మ్యాడ్ హీరో గ్యాంబ్లర్స్ ట్రైలర్ మాములుగా లేదుగా.. పక్కా హిట్టేనా?

'మ్యాడ్', 'మ్యాడ్ స్క్వేర్' సినిమాలతో తెలుగు ప్రేక్షకులకు దగ్గరైన సంగీత్ శోభన్ ఇప్పుడు తన ప్రధాన పాత్రలో గ్లాంబ్లర్స్ అనే చిత్రంతో ప్రేక్షకులని పలకరించేందుకు సిద్ధమయ్యాడు. ఎప్పుడో విడుదల కావలసిన ఈ చిత్రాన్ని ఇప్పుడు థియేటర్స్‌లోకి తీసుకురావడానికి సన్నాహాలు చేస్తున్నారు. ప్రమోషన్స్ జోరుగా చేస్తూ సినిమాపై ఆసక్తిని పెంచుతున్నారు. నాలుగు రోజుల క్రితం టీజర్, ఫస్ట్ సాంగ్ ను రిలీజ్ చేసారు. తాజాగా ట్రైలర్ ను ఆవిష్కరించారు.'ఆడటం చేతగాని వాడికి జూదం అంటే నేరం అనిపిస్తుంది.. ఆడటం తెలిసిన వాడికి జూదం నేరం కాదు ' అంటూ ప్రారంభమైన ఈ ట్రైలర్ లో ఒక క్లబ్ లో జరిగే సన్నివేశాలను చూపించారు.ఇందులో కొందరు వ్యక్తులు క్లబ్ లో గేమ్ ఆడటం, హీరో వాళ్ళతో ఏదో డీల్ సెట్ చేసుకోవడం, దాని వెనుక ఇంకేదో మిస్టరీ ఉందని అనుకునేలా ఈ ట్రైలర్ ఉంది.ఈ చిత్రంలో మిస్టరీతో పాటు ఎంటర్‌టైన్‌మెంట్ దండిగా ఉంటుందని అర్థమవుతుంది. మ్యాడ్, 'మ్యాడ్ స్క్వేర్' సినిమాల్లో కామెడీతో ఆకట్టుకున్న సంగీత్ శోభన్.. గ్యాంబ్లర్స్ అనే చిత్రంలో చాలా భిన్నమైన పాత్రలో కనిపించనున్నారు. కౌబాయ్ తరహా కాస్ట్యూమ్స్ లో కనిపించి ఆకట్టుకున్నారు. ప్రశాంతి చారులింగా, రాకింగ్ రాకేష్, పృథ్వీరాజ్, సాయి శ్వేత, జస్విక, భరణి శంకర్, మల్హోత్ర శివ, శివారెడ్డి, శ్రీకాంత్ అయ్యంగార్, మధుసూదన్ రావు తదితరులు ఈ చిత్రంలో ఇతర పాత్రలు పోషించారు.ప్రముఖ రచయిత, దర్శకుడు విజయేంద్రప్రసాద్ దర్శకత్వంలో శ్రీవల్లి అనే సైన్స్ ఫిక్షన్ సినిమాను నిర్మించిన నిర్మాతలు సునీత, రాజ్‌కుమార్ బృందావనంలు రేష్మాస్ స్టూడియోస్, స్నాప్ అండ్ క్లాప్ ఎంటర్‌టైన్ మెంట్ పతాకంపై ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. కేఎస్‌కే చైతన్య ఈ చిత్రానికి దర్శకుడు. పూర్తి వైవిధ్యమైన కాన్సెప్ట్‌తో ఈ చిత్రాన్ని రూపొందించగా, ఈ చిత్రం చిత్రం అన్ని వర్గాలను అలరిస్తుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. జూన్ 6న చిత్రాన్ని విడుదల చేయనున్నారు. మరి ఈ సినిమా ఎలాంటి ఫలితాన్ని అందుకుంటుందో చూడాలి.



# తనకి బతకాలని లేదనే బాధని రష్మికతో పంచుకున్న అభిమాని..

ఛలో అనే సినిమాతో తెలుగు ప్రేక్షకులని పలకరించి ఆ తర్వాత మంచి విజయాలు అందుకొని బాలీవుడ్‌లోను సత్తా చాటుతుంది. ఇప్పుడు పాన్ ఇండియా స్టార్‌గా మారిన ఈ ముద్దుగుమ్మ గత కొద్ది రోజులుగా విజయ్ దేవరకొండతో ఎఫైర్ విషయంలో ఎక్కువగా వార్తలలో నిలుస్తూ ఉంటుంది. అయితే రష్మిక ఈ స్థాయికి రావడానికి చాలా కష్టాలు పడింది. ఆమె జీవితం పూలపాన్పు ఏమీ కాదు. చిన్నప్పుడుఆర్థికంగా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్న ఈ అమ్మడు ఎన్నో అవరోధాలని ఎదుర్కొంటూ ఈ స్థాయికి చేరింది.బాల్యంలో తన తల్లిదండ్రులు అద్దె కట్టలేక ఎన్నోసార్లు ఇళ్లు మారాల్సి వచ్చిందని, పేరెంట్స్ పడుతున్న కష్టాలు చూసి కనీసం ఓ బొమ్మ కొనివ్వమని కూడా అడిగేదాన్ని కాదంటూ అప్పట్లో ఓ ఇంటర్వ్యూలో తెలిపింది. అయితే చిన్నప్పుడు పడ్డ ఆ ఆర్థిక కష్టాలే తనకు డబ్బు విలువ తెలియజేసేలా చేసిందని పేర్కొంది. కెరీర్ విషయంలో స్థిరంగా ఉండాలని, మనసుకు నచ్చిన పని చేయాలని తాను అందరికీ సలహా ఇస్తానంటూ రష్మిక పేర్కొంది. కూర్గ్ లాంటి ఒక చిన్న పట్టణంలో పుట్టిన తాను, ఈరోజు ఈ స్థాయిలో ఉన్నానంటే అందుకు కారణం వచ్చిన ప్రతి అవకాశాన్నీ సద్వినియోగం చేసుకుంటూ ముందుకు సాగడమే అని తెలియజేసింది. ఈ ప్రయాణంలో ఎదురయ్యేవి కఠినమైన పాఠాలు కావు, అన్నీ విలువైన అనుభవాలే. ఎల్లప్పుడూ ఉత్తమంగా ఉండేందుకు ప్రయత్నించండి. కానీ, ఇతరులను సంతోషపెట్టాలనే భారాన్ని మాత్రం మోయకండి. మీ ఆనందంపై దృష్టి సారించండి అని స్ఫూర్తిదాయకమైన సలహాలు ఇచ్చింది.



# 'హౌస్‌ఫుల్ 5' నుంచి 'ఫుగ్గీ డ్యాన్స్' సాంగ్ విడుదల

బాలీవుడ్‌లో నవ్వుల పూయించిన 'హౌస్‌ఫుల్' ఫ్రాంచైజీ నుంచి తాజాగా మరో చిత్రం రాబోతున్న విషయం తెలిసిందే. ఇప్పటికే ఈ ఫ్రాంచైజీ నాలుగు చిత్రాలు రాగా.. తాజాగా 5వ చిత్రం (%నశీబంవటబశ్రీశ్రీ 5ూ, నశీబంవటబశ్రీశ్రీ 5దీ%) అంటూ రెండు పార్టులుగా రాబోతుంది. ఈ రెండు చిత్రాలలో భిన్నమైన క్లైమాక్స్ ఉండబోతున్నట్లు చిత్రబృందం ఇప్పటికే ప్రకటించింది. అక్షయ్ కుమార్, అభిషేక్ బచ్చన్, రితేష్ దేశ్‌ముఖ్ ఈ సినిమాలో ప్రధాన పాత్రల్లో నటిస్తుండగా.. తరుణ్ మన్సుఖానీ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నాడు. నడియాడ్‌వాలా గ్రాండ్‌సన్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై సాజిద్ నడియాడ్‌వాలా ఈ సినిమాను నిర్మిస్తున్నాడు. ఈ చిత్రం జూన్ 06న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది.





# అదే నా చివరి చిత్రం కావొచ్చు అంటూ అమీర్ కామెంట్స్..

బాలీవుడ్ మిస్టర్ పర్‌ఫెక్ట్ ఆమీర్ ఖాన్ చేయని ప్రయోగం లేదంటే అతిశయోక్తి కాదేమో. కెరీర్‌లో వైవిధ్యమైన చిత్రాలు చేసిన ఆయన ఎన్నో వెరైటీ పాత్రలు పోషించి అలరించారు. ఇప్పటికీ అదే శైలిలో నడుస్తున్నారు. అందుకే అభిమానులు ఆయనని ముద్దుగా బాలీవుడ్ మిస్టర్ పర్‌ఫెక్ట్ అంటుంటారు. ఆమీర్ ఖాన్ త్వరలో 'సీతారే జమీన్ పర్' అనే చిత్రంతో ప్రేక్షకుల ముందుకు రానున్నాడు. ఈ చిత్రం జూన్ 20న విడుదల కానున్న నేపథ్యంలో ప్రమోషన్స్‌లో యాక్టివ్‌గా పాల్గొంటున్నాడు. ఈ క్రమంలో రీసెంట్‌గా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆమిర్, తాను చాలా ఏళ్లుగా కలలు కంటున్న 'మహాభారతం' ప్రాజెక్ట్ గురించి కీలక వ్యాఖ్యలు చేశారు.మహాభారతం చిత్రం అనేది తన చిన్నప్పటి కల అని అన్నారు. ప్రపంచంలో ఉన్న ప్రతీ భావోద్వేగం, ప్రతి మానవ సంబంధం మహాభారతంలో కనిపిస్తుంది. నేను దాన్ని సినిమా రూపంలో మలచాలని కోరుకుంటున్నాను అని చెప్పారు. ఈ సినిమా నా కెరీర్‌లో చివరి సినిమా కూడా కావొచ్చు అని ఆయన తెలియజేశారు. ఇలాంటి గొప్ప కథ తర్వాత నాకు ఇంకా ఏం చేయాలో కూడా అర్థం కాని పరిస్థితి. నాకు పని చేస్తూ చనిపోవాలని ఉంది కాని, బహుశా ఇదే చివరి సినిమా అవుతుందని ఆమీర్ అన్నారు. ఈ కామెంట్స్‌తో ఫ్యాన్స్ షాక్‌లో ఉండిపోయారు. మీరు ఎన్నో గొప్ప సినిమాలు చేయాలి, ఇప్పుడే రిటైర్మెంట్ ఆలోచన చేయకండి అని కొందరు కామెంట్స్ చేస్తున్నారు.

## ఎమ్మెల్యే సమక్షంలో ఘనంగా గంధం రాములు జన్మ దినవేడుకలు.



శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..

తెలంగాణ ప్రైవేటు ఉద్యోగ సంఘం రాష్ట్ర అధ్యక్షులు సంఘ సేవకులు, తెలంగాణ ఉద్యమ నాయకుడు గంధం రాములు జన్మదినం సందర్భంగా మియాపూర్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి వివేకానంద నగర్ లో గల పి.ఎ.సి చైర్మెన్ , శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికేపూడి గాంధీ నివాసం కి చేరుకుని గాంధీ సమక్షంలో కేక్ కట్ చేయించి శాలువాలతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలుపడం జరిగింది. గాంధీ మాట్లాడుతూ స్నేహపూర్వకంగా అందరి తో మసలుకునే గంధం రాములు శ్రేయోభిలాషులు, మిత్రుల ఆశీస్సుల తో నిండు నూరేళ్ళు వర్ధిల్లాలి అని ఆకాంక్షించారు.

## శాంతి భద్రతల పరిరక్షణ కై పోలీస్ కవాతు

### వరంగల్ ఏసీపీ నందిరాం నాయక్



వరంగల్, అక్షిత బ్యూరో:

వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు శాంతి భద్రతల పరిరక్షణ కోసం మేమున్నామంటూ ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ కవాతు నిర్వహిస్తున్నామని వరంగల్ ఏసీపీ నందిరాం నాయక్ తెలిపారు. ఈ మేరకు వరంగల్ సబ్ డివిజన్ పరిధిలో వివిధ పోలీసు బలగాల ఆధ్వర్యంలో వరంగల్ నగర కేంద్రంలో ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ కవాతు చేపట్టారు. ఈ కార్యక్రమానికి ఏసీపీ నందిరాం నాయక్ ముఖ్య అతిథిగా పాల్గొన్ని జెండా ఊపి కవాతు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు, ఇన్స్పెక్టర్ లు తుమ్మ గోపిరెడ్డి, షకూర్ లతో పాటు ఎస్. ఐ లు ఇతర పోలీస్ సిబ్బంది, పాల్గొన్నారు.

## డిఆర్ఎఫ్ సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలి.మేయర్ గుండు సుధారాణి



వరంగల్, అక్షిత బ్యూరో:

వర్షాకాలం నేపథ్యంలో డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ (డిఆర్ఎఫ్) సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని నగర మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. హనుమకొండ లోని నక్కలగుట్ట సర్కిల్ కార్యాలయ ఆవరణలో గల డి ఆర్ ఎఫ్ కార్యాలయం తో పాటు నర్సరీ నీ మేయర్ క్షేత్ర స్థాయిలో ఆకస్మికంగా తనిఖీ చేసి సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఎస్ ఈ ,సి పి లు శ్రీనివాస్ రవీందర్ రాడేకర్ ఈ ఈ లు.రవికుమార్ మాధవి లత ఏసిపి రజిత డి ఈ రాజ్ కుమార్ టి పి ఎస్ రోజా రెడ్డి తదితరులు పాల్గొన్నారు..

## ఎమ్మెల్యే వేముల వీరేశంకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కునూరు సాయికుమార్

రామన్నపేట అక్షిత ప్రతినిధి

నకిరేకల్ నియోజకవర్గ శాసనసభ్యులు వేముల వీరేశంకు జన్మదినం సందర్భంగా ఆదివారం హైదరాబాదులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ నాయకులు కునూరు సాయికుమార్ గౌడ్ పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. వేముల వీరేశం సుదీర్ఘ రాజకీయ జీవితంలో ఉండాలని, ప్రజా సేవ చేయాలని ఆకాంక్షించారు.



# దైవ భక్తి చాటుకున్న వేణు...

## లక్ష 116 రూపాయలు విరాళం... కొమురవెల్లి మల్లన్న కు...

జనగామ, అక్షిత ప్రతినిధి:

జనగామ జిల్లా, బచ్చన్నపేట మండలం, తమ్మడపల్లి గ్రామానికి చెందిన సామాజికవేత్త , యువ నాయకుడు అముర వేణు దైవ భక్తి చాటుకున్నారు.అముర వేణు వారి కుటుంబం తో కలిసి శ్రీ కొమురవెల్లి మల్లికార్జున స్వామిని దర్శించుకొని స్వామి వారి సేవ లో లక్షా నూట పదహారు రూపాయలు... విరాళం గా సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... అనుకున్న మొక్కులు తీర్చే కొమురవెల్లి మల్లన్న గుడి కి దైవభక్తితో లక్ష రూపాయలు విరాళంగా అందించడం సంతోషంగా ఉందని తెలియజేశారు. తన వంతు సాయంగా గ్రామంలో, మండలంలో ప్రజలకు సేవ చేయడం సంతోషంగా ఉందని రానున్న రోజుల్లో దైవం కల్పించిన దానిలో తన వంతుగా ప్రజలకు ఎంతో సహాయపడతానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలోతల్లిదండ్రులు అమురా రాజయ్య అనసూయ, ఇవోఅన్నపూర్ణ, బుద్ధి శ్రీనివాస్,ప్రధాన అర్చకులు మల్లికార్జున్ , యువ నాయకుడు పద్మ అజయ్ కుమార్ పాల్గొన్నారు.





## నాయిని టి10 క్రికెట్ టోర్నమెంట్

### విజేతలకు బహుమతులను అందజేసిన ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి

వరంగల్, అక్షిత బ్యూరో:

నాయిని విశాల్ రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గడిచిన 14 రోజులుగా నిర్వహించిన నాయిని టి -10 లీగ్ ఫైనల్ మ్యాచ్ సందర్భంగా ముఖ్య అతిథులుగా పాల్గొన్న వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి 14 రోజుల పాటు నిర్వహించిన ఈ క్రికెట్ పోటీలలో మొత్తంగా 176 టీమ్ లు పాల్గొన్నాయని గెలిచిన వారిని ఓడిన టీమ్ సభ్యులు స్ఫూర్తిగా తీసుకుని ముందుకు వెళ్లాలని ఎమ్మెల్యే నాయిని కోరారు.రాజకీయాలకు అతీతంగా ఈ టోర్నమెంట్ రెండో సీజన్ ను విజయవంతంగా నిర్వహించామని,పాల్గొన్న ప్రతి ఒక్కరు విజేతలుగా నిలిచారని అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా నాయిని విశాల్ రెడ్డి ఆత్మకు శాంతి కలుగుతుందని అన్నారు.నిర్వాహక బృందాన్ని ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని అభినందించారు.ఫైనల్ లో తలపడిన రెండు జట్లు అలంకార్ ఫిరోజ్. కాజీపేట సురేష్ ల మధ్య జరిగిన మ్యాచ్ కాజీపేట సురేష్ టీమ్ ప్రథమ స్థానంలో నిలిచి కప్ తో పాటు లక్ష, రూపాయలను బహుమానం ఎమ్మెల్యే చేతుల మీదుగా అందుకున్నారు.రెండో విజేతగా నిలిచిన అలంకార్ ఫిరోజ్ టీమ్ కప్ రూ.50 వేలు బహుమతిని అందజేశారు.ఈ కార్యక్రమలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, విష్ణు వర్ధన్ రెడ్డి ప్రజా ప్రతినిధులు,పార్టీ నాయకులు,క్రీడాభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## స్వరాష్ట్రాన్ని సురాష్ట్రంగా తీర్చిదిద్దుతున్నాం

### రాష్ట్ర ప్రజలకు రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన మంత్రి సీతక్క

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క రాష్ట్ర ప్రజలకు హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. అభివృద్ధి, సంక్షేమ మార్గంలో సాగుతున్న ఈ సంతోషకర సందర్భంలో ప్రతి ఒక్కరికి తన అభినందనలు తెలియజేశారు.స్వరాష్ట్రం సాధన కోసం జరిగిన దీర్ఘకాల ఉద్యమం, అమరవీరుల త్యాగాలను, సోనియమ్మ తెగువను ఆమె గుర్తు చేసుకున్నారు. తెలంగాణ ప్రజల ఆశయాలను నెరవేర్చే దిశగా కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి సీతక్క తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రజా సంకల్పంతో ఏర్పడిన ప్రభుత్వం, తెలంగాణ స్వరాష్ట్రాన్ని సురాష్ట్రంగా తీర్చిదిద్దే ధ్యేయంతో ముందుకు సాగుతోందని పేర్కొన్నారు.ప్రజల బాగోగులు, రాష్ట్ర సమగ్ర అభివృద్ధే తమ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి వివరించారు. స్వల్ప కాలంలోనే అనేక అభివృద్ధి పథకాలు, సంక్షేమ కార్యక్రమాలు అమలవుతున్నాయని గుర్తు చేశారు. గ్రామీణాభివృద్ధికి, మహిళల సాధికారతకు, చిన్నారుల సంక్షేమానికి మరింత ప్రాధాన్యత ఇస్తున్నామని అన్నారు.రాష్ట్ర అవతరణ దినోత్సవం ఈ తరం ప్రజల్లో చైతన్యాన్ని కలిగించాలనీ, తెలంగాణను అభివృద్ధి, సమానత, శాంతి, సౌభ్రాతృత్వాల ప్రతీకగా తీర్చిదిద్దేందుకు అందరూ కలిసి పనిచేయాలని మంత్రి సీతక్క పిలుపునిచ్చారు.

# సహకారం...మరువరానిది

## హైదరాబాద్ అనుభవం నా జీవితంలో మధుర ఘట్టం అవకాశం వస్తే మళ్ళీ హైదరాబాద్ వస్తా

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి తన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు మిస్ వరల్డ్ 2025 విజేత ఒపల్



సూచత (థాయిలాండ్). హైదరాబాద్ హోటల్ ట్రిడెంట్ లో ఆమె మాట్లాడుతూ మిస్ వరల్డ్ నిర్వహనకు ప్రభుత్వం అందించిన సపోర్ట్ కి ఆమె ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. హైదరాబాద్ ఎంతో అందమైన నగరం. ఇక్కడి ప్రజలు ఎంతో స్నేహపూర్వకంగా ఉన్నారు. ఇంత అద్భుతమైన అనుభవం పొందడం నా జీవితంలో మరపురాని మధుర జ్ఞాపకం, అని ఆమె అన్నారు.థాయిలాండ్‌కు ఇది మొట్టమొదటి మిస్ వరల్డ్ క్రౌన్ అని ఈ క్రౌన్ గెలుచుకోవడం నాకు గర్వకారణం మాత్రమే కాక, ఒక పెద్ద బాధ్యతగా భావిస్తున్నాను అని ఆమె తెలిపారు. నా దేశ ప్రజలతో పాటు, హైదరాబాద్‌లో మా కోసం పనిచేసిన ప్రతీ ఒక్కరికి రుణపడి ఉంటాను," అని ఆమె చెప్పారు. క్రౌన్ ప్రకటంచిన క్షణం ఎంతో భావోద్వేగానికి లోనయ్యానని ఆమె చెప్పారు. లక్ష్యం నిర్ధారించుకొని కష్టపడితే తప్పకుండ విజయం సాధిస్తారని ఆమె అన్నారు. ఇది నా ఒక్క దాని గెలుపు కాదని ప్రతి కంటెస్టెంట్ అదేవిధంగా వారి పర్పస్ గెలుపు అని ఆమె తన గెలుపును అభివర్ణించారు.



### బ్యూటీ విత్ పర్పస్ - సేవా కార్యక్రమాలను ప్రపంచ వ్యాప్తంగా విస్తరిస్తా

నేను గత మూడేళ్లుగా థాయిలాండ్లో బ్రెస్ట్ కాన్సర్ అవగాహనపై పని చేస్తూ ఫండ్ రైసింగ్ చేస్తున్నాని అన్నారు. ఇక పై తన పర్పస్ ప్రాజెక్ట్ తో పాటు ఇతర కంటెస్టెంట్స్ పర్పస్ ప్రాజెక్ట్స్ పై మిస్ వరల్డ్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో కృషి చేస్తానని అదే మహిళా సాధికారత, సమస్యలపై పనిచేస్తానన్నారు. తన సేవకార్యక్రమాలు ప్రపంచ వ్యాప్తంగా విస్తరించునున్నట్లు ఆమె పేరక్కొన్నారు.

### సంప్రదాయానికి ప్రతిరూపం తెలంగాణ

తెలంగాణ ప్రజల ఆతిథ్యం మార్వలేనిదని, వారు చూపించిన ప్రేమ అభిమానం ఎప్పటికి మదిలో నిలిచిపోతాయన్నారు. ఇక్కడి కలలు, సంప్రదాయాలు, డాన్స్, మ్యూజిక్ ఎంతో ఆకట్టుకున్నాయని అన్నారు. రామప్ప, చార్మినార్ నిర్మాణం విస్తుపోయేలా చేసిందని ఇది కళా వైభవానికి నిలువెత్తు నిదర్శనం అని ఆమె అన్నారు. అదే విధంగా రామోజీ ఫిల్మ్ సిటీ ఎంతో బాగుందని బాహుబలి సెట్ నచ్చిందని అన్నారు. ఇక్కడ మహిళల భద్రత కోసం ఏర్పాటు చేసిన '%హాష్ట్రవ ఎముఎం%' గొప్ప ఆవిష్కరణ. మహిళలు విద్య, వైద్య, ఐటీ, మొదలైన రంగాల్లో ఆవిష్కరణలు అభినందనీయం అన్నారు. హైదరాబాద్ అనుభవం జీవితాంతం గుర్తుండే జ్ఞాపకం "హైదరాబాద్‌లో గడిపిన ప్రతి క్షణం తనకు మాత్రమే కాదు, తన తోటి కంటెస్టెంట్స్‌కు కూడా మరచిపోలేని అనుభవం అన్నారు. అవకాశమిస్తే మళ్లీ హైదరాబాద్ తప్పకుండ వస్తానని మిస్ వరల్డ్ ఒపల్ సూచత అన్నారు.

### ప్రభుత్వానికి కృతజ్ఞతలు

ఎయిర్‌పోర్ట్‌లో దిగిన క్షణం నుంచే ప్రభుత్వం అందించిన హాస్పిటాలిటీ అద్భుతంగా ఉంది. పోలీసులు, సెక్యూరిటీ సిబ్బంది ఎంతో శ్రమించారాని వారికి ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ఇంత పెద్ద ఈవెంట్‌ను నిర్వహించిన తీరు అందించిన సహకారం చిరస్మరణీయమన్నారు. మిస్ వరల్డ్ తరఫున, థాయిలాండ్ తరఫున రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు అని ఒపల్ సూచత చెప్పారు.



Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, and Printed at Spoorthi Publications, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana, and Published at H.No.7-1059/1,Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana. Editor : Mathangi Guruvaiah, Email : akshithadaily@gmail.com, Cell: 9000556444 RNI NO.APTEL/2011/37073